RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 45 పేజీలు - 08 సోమవారం 12 జనవరి 2026

## గాలి నాణ్యత'ను కేంద్రం గాలికొదిలేసింది... దేశవ్యాప్త సమస్యపై సరైన స్పందన లేదు

తొలి అక్షరం/న్యూ ఢిల్లీ :జనవరి11: గాలి నాణ్యత అనేది దేశవ్యాప్త సమస్య అని, దానిపై కేంద్ర ప్రభుత్వ స్పందన ఏ మాత్రం ప్రభావవంతంగా లేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యత సమస్యాత్మకంగానే ఉందని, దీనిపై సర్కారు సరిగ్గా స్పందించడం లేదని విమర్శించారు. గాలి నాణ్యతను గాడిన పెట్టేందుకు 'జాతీయ స్వచ్ఛ గాలి కార్యక్రమం' (ఎన్‌సీఏపీ) ద్వారా పకడ్బందీగా సంస్కరణలను అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈమేరకు మాజీ పర్యావరణ శాఖ మంత్రి, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం'ను కేంద్ర ప్రభుత్వం 'నోషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం'గా మార్చిందని ఆయన మండిపడ్డారు. 'నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం'ను ఊహాజనిత అంశంగా మోదీ సర్కారు మిగిల్చిందన్నారు. దాని అమలుపై అస్సలు ఫోకస్ పెట్టలేదన్నారు.



# స్వతంత్రానంతరం దేశ చరిత్రను చెరిపివేసేందుకు కుట్రలు

### - సోమనాథ్ శౌర్య యాత్రలో మోదీ

తొలి అక్షరం/గుజరాత్:జనవరి11: స్వాతంత్రత్యా నంతరం దేశ చరిత్రను చెరిపివేసేందుకు కొందరు కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నిజమైన చరిత్రలోని హింస, ద్వేషం, ఉగ్రవాదాన్ని దాచిపెట్టి, సంపంద కోసం సోమనాథ్‌పై దాడి చేశారని చెప్పారని గుర్తు చేశారు. సర్దార్ పటేల్? సోమనాథ్ ఆలయాన్ని పునర్? నిర్మించాలని అనుకుంటే చాలా మంది అడ్డుకున్నారని విమర్శించారు. వెయ్యేళ్ల క్రితం దురాక్రమణదా రులు ఈ ప్రాంతాన్ని సొంతం చేసుకున్నామని భావించారని, కానీ నేటికీ ఆలయంపై జెండా ఎగురుతుందన్నారు. ఇదే భారత శక్తి సామర్థ్యాలను, బలాన్ని ప్రపంచానికి చాటి చెపుతుందని అన్నారు. గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో నిర్వహించిన స్వాభిమాన్? పర్వ్? కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."గజినీ నుంచి ఔరంగజేబ్ వరకు అనేక మంది సోమనాథ్? ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అచ్చం అలాగే మన దేశాన్ని నాశనం చేసేందుకు విదేశీ దురక్రామణదారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కానీ వారు సోమనాథ్?ను, భారత్‌ను



ఏం చేయలేరు. 1,000 ఏళ్ల క్రితం మన పూర్వీకులు సోమనాథ్ ఆలయం కోసం వారి ప్రాణాలను అర్పించారు. దురాక్రమణదారులు ఆలయాన్ని ధ్వంసం చేసి విజయం సాధించామని అనుకున్నారు. కానీ వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయంపై ఇంకా జెండా ఎగురుతూనే ఉంది. భారత అస్థిత్వానికి, గౌరవానికి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్? అనేది ప్రతీక. ఒకవేళ సోమనాథ్? ఆలయం సంపద కోసమే అయితే, మొదటి సారి జరిగింది సరిపోయేది. కానీ ఆలయంపై పదేపదే దాడి చేసి దేవుడిని అపవిత్రం చేశారు. సోమనాథ్? స్వాభిమాన్ యాత్రకు వెయేళ్లు, ఆలయ పునర్ నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తయ్యాయి. సోమనాథ్? ఆలయ చరిత్ర కేవలం విధ్వంసం, ఓటమి గురించే కాదు. ఇది పునర్?నిర్మాణం, విజ యానికి సంబంధించిన కథ. కొందరు దురాక్రమణ దారులు చరిత్రను ప్రయత్నిం చారు. కానీ సోమనాథ్ ఆలయం ఇప్పటికీ బలంగా నిలబడింది. అలాంటి సోమనాథ్? ఆలయ ట్రస్ట్? ఛైర్మన్?గా సేవలందించే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. వెయ్యి మంది విద్యార్థులు 72 గంటల పాటు నిరంతరాయంగా ఓంకార మంత్రాన్ని పటించారు.

# మేడారానికి తరలివెళ్తున్న భక్త జనం

### - వనదేవతల సన్నిధిలో భారీ రద్దీ!



తొలి అక్షరం/ములుగు: 11: సమ్మక్క-సారలమ్మ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర. సంక్రాంతి పండుగ సెలవులు ప్రారంభం కావడంతో మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు భక్తులు ముందుగానే తరలివెళ్తున్నారు. దీంతో మేడారంలోని గద్దెల ప్రాంగణంతోపాటు జంపన్న వాగు పరిసరాలు భక్తుల తో కిటకిటలాడు తున్నాయి. వాస్తవానికి జనవరి 28 నుంచి 31 వరకూ మహాజాతర కొనసా గనుంది. కానీ, అప్పటికి విపరీతమైన రద్దీని దృష్టిలో ఉంచుకొని వనదేవతలకు ముందస్తు మొక్కు లు చెల్లించుకుంటున్నారు భక్తులు. భక్తుల జంపన్న వాగులో పుణ్యస్నానం ఆచరించిన తర్వాత సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దె వద్దకు చేరుకొని పుసుకు, కుంకుమ సమర్పి స్తారు. అలాగే వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) తూకంలో సమర్పించి మొక్కులు చెల్లించు కుంటారు. మేడారం వైపు వేలాది వాహనాలు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ములుగు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వస్రా, తాడ్వాయి పాయింట్ల వద్ద అదనపు బలగాలను మోహరించారు. గతంలో తలెత్తిన ఇబ్బందు లు దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుం టున్నామని అధికారులు తెలిపారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులతో పాటు గద్దెల వద్ద క్యూలైన్లను పర్యవేక్షిస్తున్నారు. బస్టాండ్ తో పాటు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా పోలీసులకు, వాలంటీర్లకు, అధికారులకు భక్తులు సహకరించాలని ఆలయ సిబ్బంది కోరుతున్నారు. ఈ రోజు(ఆదివారం) తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

# రాజకీయాల్లో కుటుంబ వారసత్వం నేను ప్రోత్సహించను

తొలి అక్షరం/హైదరాబాద్ :జనవరి11: పరిపాలనాపరంగా రాష్ట్రాలుగా విడిపోయినా, తెలుగు ప్రజలంతా కలిసి మెలిసి ఉన్న దృష్ట్యా తెలంగాణ రాజధాని హైదరాబాద్ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కూడా అభివృద్ధి చెందుతోందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు, ప్రముఖ సినీ నటులు బ్రహ్మానందం, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, ప్రకాశ్ గౌడ్, ముప్పవరపు ఫౌండేషన్ అధ్యక్షుడు హర్షవర్ధన్, స్వర్ణ భారత్ ట్రస్టు ట్రస్టీ దీపా తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన "ముప్పవరపు ఫౌండేషన్' భవనం ప్రారంభోత్సవం చేశారు. ఇద్దరు సీఎంలు అంగీకరించారు : సంక్రాంతి పండుగ మన జీవితాల్లో నవ్య క్రాంతి తీసుకురావాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షిం చారు. మూలాల్లోకి వెళ్లి బంధు, మిత్రులతో కలిసి సామూహికంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన మాతృ భాష తెలుగు సంరక్షణ కోసం ఇటీవల దివంగత రామోజీరావు జయంతి వేళ ఆయన గుర్తుగా పరిపాలన తెలుగులో చేయాలని ఇరు రాష్ట్రాల సీఎంలకు సూచించానని వెంకయ్య నాయుడు తెలిపారు. ప్రసంగాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో కొనసాగాలన్న సూచన మేరకు ఇద్దరు సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి అంగీకరించారని గుర్తు చేశారు. తాజాగా ఒక



సమీక్షలో కలెక్టర్ ఆంగ్లంలో మాట్లాడబోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారించి తెలుగులో మాట్లాడించారని గుర్తు చేశారు. రాజకీయాల్లో కుటుంబ వారసత్వం తాను ప్రోత్సహించబోనని, అందుకే తన పిల్లలను రాజకీయాల్లోకి తీసుకురాలేదని స్పష్టం చేశారు."మన భవిష్యత్ బాగుండాలంటే ప్రకృతితో కలిసి జీవించాలి. మన పండగలన్నీ కూడా ప్రకృతితో ముడిపడి ఉన్నాయి. పంటలన్నీ ఇంటికి చేరే రోజుల్లో సంక్రాంతి పండగ ఏర్పాటు చేశారు. ఈ మధ్య వాతావరణ మార్పుల వల్ల రుతువులు మారుతున్నట్లు ఉంది. మనుషులు మారుతున్నట్లే రుతువులూ మారుతున్నాయి. ఎన్ని మారినా మన సంస్కృతి- సంప్రదాయాలు కాపాడుకోవాలి. తెలుగులో చక్కని పిలుపులు ఉన్నాయి. సోదరుడిని బ్రోకర్ అని పిలిచినట్లు బ్రో అని అంటున్నారు. మదర్ ఇన్‌లా, ఫాదర్ ఇన్‌లా అని అంటున్నారు. ఇది మారాలి." - ముప్పవరపు వెంకయ్యనాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి



## తెలంగాణకు 'చలి'గండం

తొలి అక్షరం/హైదరాబాద్ జనవరి11: రానున్న 3 రోజులు గజగజలు మరింత తీవ్రంరాష్ట్రంలో చలి చంపేస్తోంది. శీతల గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతు న్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు చలి వణికిస్తుంటే, ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య శీతల గాలులు పంజా విసురుతు న్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్?లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి జిల్లా కోహీర్?లో 7.9 డిగ్రీల సెల్సియస్ ఉండగా, 8 జిల్లాల్లో 10.1 డిగ్రీల నుంచి 11 డిగ్రీల మధ్య, 12 జిల్లాల్లో 10 డిగ్రీల్లోపు, మిగిలిన జిల్లాల్లో 11.1 నుంచి 14 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

### - ఇక నుంచి ఇద్దరు ఎమ్మార్వోలు




తొలి అక్షరం/పెద్దపల్లి జిల్లా :జనవరి11: తెలంగాణలోని ప్రధాన పట్టణాల్లో పరిపా లనను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనాభా ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఇకపై అదనపు తహశీల్దార్లను నియమించ నున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒకటిన్నర లక్షల నుండి రెండు లక్షల జనాభా ఉన్న పట్టణాలు అనేకం ఉన్నాయి. ఇంత భారీ జనాభాకు కేవలం ఒక్కరే తహశీల్దార్ ఉండటం వల్ల రెవెన్యూ సేవల్లో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. భూముల సర్వేలు, ధరణి సమస్యలు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనను త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. తద్వారా పట్టణాల్లో పనుల భారం తగ్గి, సామాన్యులకు త్వరగా సేవలు అందుతాయి. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల వల్లే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్ష నేత కేటీఆర్ పైన కూడా ఘాటు విమర్శలు చేశారు. వరుస ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని తిరస్కరిస్తున్నా.. మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. సొంత కుటుంబంలోని ఆడబిడ్డకు న్యాయం చేయలేని వారు, రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు.

## ఎంపీ హెచ్చరించినా పట్టించుకోరా రేవంత్ సర్కార్‌పై ఈటల ఫైర్



తొలి అక్షరం/హైదరాబాద్ :జనవరి11: తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థితిపై విపక్షాలు, ప్రజాసంఘాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భూ మాఫియా గుండాల ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏకశిల నగర్‌లో జరిగిన ఘోరమైన దాడి ఈ పరిస్థితికి అద్దం పడుతోందని విమర్శి స్తున్నారు. హైదరాబాద్ శివార్లలోని ఏకశిల నగర్‌లో భూ వివాదం నేపథ్యంలో రౌడీ మూకలు విచక్షణా రహితంగా కత్తులతో దాడికి తెగబడటం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేసిన ఆయన.. ఏకశిలా నగర్ లో భూ మాఫియా సాగించిన దౌర్జన్యాన్ని ప్రస్తావి స్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించా యనడానికి ఏకశిలా నగర్ ఘటన ఒక పరాకాష్ట అని మండిపడ్డారు.'తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. భూ మాఫియా గుండాల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి. మాఫియా సాగించిన దౌర్జన్యాన్ని ప్రస్తావి స్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సామాన్య ప్రజల రేవంత్ రెడ్డి ఏలుబడిలో భూ మాఫియా రౌడీలు బహిరంగంగా ప్రజల ప్రాణాలు తీయడానికి కత్తులతో విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నా నిచ్చేస్టులై చూస్తున్న యంత్రాగం.. మాఫియాకు కొమ్ము కాస్తూ ప్రజల సైతం పణంగా పెడుతున్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల పనితీరుకు, చేతకాని తనానికి పరాకాష్ట ఏకశిలా నగర్లో జరిగిన దాడి.

# ఏపీ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం



తొలి అక్షరం/అమరావతి, జనవరి 11 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణంగా అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెడుతు ంటాయి. గతంలో రైల్వేకి ప్రత్యేక బడ్జెట్ ఉండేది. ఇప్పుడు దాన్ని కూడా ఆర్థిక బడ్జెట్‌లో కలిపేశారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం మరో రంగానికి ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచన చేస్తుంది. ఇకపై ప్రతి ఏటా నీటి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించుకుంది.రాష్ట్రం ప్రభు త్వం తొలిసారి నీటి నిర్వహణకు గాను నీటి బడ్జెట్‌ను రూపొందించనుంది. 2026-27 నీటి సంవత్సరానికి గాను, జలవనరుల శాఖ ఈ బడ్జెట్‌ను సిద్ధం చేసింది. ఈ బడ్జెట్ ప్రకారం 2026-27 నీటి సంవత్సరానికి (జూన్ 1 నుంచి మే 31 వరకు) రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేయగా, ఏడాది పాటు రాష్ట్రానికి పలు రంగాలకు సంబంధించి 1,490 టీఎంసీలు వినియోగిస్తారని తేల్చారు. దీంతో 75 టీఎంసీల నీటి మిగులు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నీటి బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.సాధారణంగా నీటి లభ్యతను లెక్కించడానికి.. గత సంవత్సరాల నీటి సరఫరా తీరును ఆధారంగా చేసుకుంటారు. జిల్లాల్లో నీటి అభివృద్ధి మండలి సమావేశాల్లో, తుంగభద్ర వంటి బోర్డుల్లో ముందుగానే నీటి అంచనాలను లెక్కిస్తారు. వాతావరణ అంచనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ పద్ధతిలో లెక్కించినప్పుడు, రాష్ట్రంలోని నదుల ద్వారా వచ్చే నీటి సంవత్సరంలో రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేశారు.

## ఇంకా మూడేళ్ల అధికారం ఉంది ఇప్పటికైనా మంచి పనులు చెయ్



తొలి అక్షరం/హైదరాబాద్ :జనవరి 11: బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గులాబీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఆయన మాట్లాడు తూ.. పదేళ్లు తెలంగాణపై ఇష్టంతో పనిచేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు కరెంటు పరిస్థితి ఎలా ఉండేది.. కేసీఆర్ వచ్చాక ఎలా మారిందో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కరెంట్ సమస్యలు పరిష్కరించి.. అందరికీ నాణ్యమైన విద్యుత్ అందజేశారని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, పార్కులు కట్టుకున్నామని పేర్కొన్నారు. మన రాష్ట్రం, మన ప్రజల కోసం పనిచేశామనిచెప్పారు. కరోనా సమయంలో కూడా 40 లింక్ రోడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కేసీఆర్ వినియోగించుకున్నారని అన్నారు. ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు.కేసీఆర్ ప్రజలకు మంచి చేశారు కాబట్టే ఆయన్ను ప్రజలు మరిచిపోలేకపోతున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధితో భూముల ధరలు పెరిగాయని అన్నారు. అప్పట్లో రూ.5లక్షలు ఉన్న భూమి.. 30 నుంచి 50 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ స్తంభించిందని పేర్కొన్నారు. రెండేళ్లలో రియల్ ఎస్టేట్‌ను తొక్కిపెట్టాడని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో భూముల రేట్లు తగ్గాయని అన్నారు. కళ్ల ముందటే ప్రజల ఆస్తి కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆస్తులు, బంగారం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ ఆరోజే చెప్పాడని అన్నారు.ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు.

## సికింద్రాబాద్ చరిత్రను చెరిపివేయడం మానుకోవాలి రేవంత్‌కు దాసోజు శ్రవణ్ హితవు




**తొలి అక్షరం/సికింద్రాబాద్ :జనవరి11:** తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు. ఇష్టానుసారం గా హైదరాబాద్ కార్పొరేషన్‌ను డీలిమిటేషన్ చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గుత్తేదారులా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎవరితో చర్చించకుండా వార్డుల పునర్విభన చేశారని విమర్శించారు. తెలంగాణను సర్వనాశనం చేయడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని పేర్కొన్నారు. జై సంవిధాన్ అంటూ రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతున్నాడని విమర్శించారు.సికింద్రాబాద్‌లోని బాలం రాయిలీ ప్యాలెస్‌లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో దాసోజు శ్రవణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భౌగోళిక సమానత్వం కొనసాగిస్తూ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో ఈ వార్డులు పునర్విభజించారని తెలిపారు. మేయర్, కమిషనర్, నేతలు, కార్పొరేటర్లు, అధికారులకు ఏ మాత్రం సమాచారం లేకుండా డీలిమిటేషన్ జరిగిందని అన్నారు. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక కూడా బయటపెట్టలేదని అన్నారు.తలసాని శ్రీనివాస్ యాదవ్ లాంటి గొప్ప నాయకుడు మనతో ఉన్నారని దాసోజు శ్రవణ్ అన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న సాంస్కృతిక విధ్వంసాన్ని తిప్పికొడదామని పిలుపునిచ్చారు. ఔరంగజేబుకే సాధ్యం కానిది.. రేవంత్ రెడ్డికి సాధ్యమవుతుందా అని వ్యా?ఖ్యానించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ చరిత్రను చెరిపివేయడం మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు.

# ధరణి భూ భారతి పోర్టల్ లోపాలతో భారీ స్కాం రూ. 42 కోట్లు సైలెంట్‌గా కొట్టేశారు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి11:** తెలంగాణ భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన స్టాంప్ డ్యూటీ సొమ్మును అక్రమార్కులు పక్కదారి పట్టించారు. ధరణి నుంచి నేటి భూ భారతి వరకు పోర్టల్‌లోని సాంకేతిక లోపాలను ఆసరా గా చేసుకుని గత ఆరేళ్లుగా ఈ అక్రమ దందా కొనసా గడం విస్తుగొలుపుతోంది. 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల బాధ్యతను రిజిస్ట్రేషన్ శాఖ నుంచి తహసీల్దార్లకు అప్పగించిన నాటి నుంచి ఈ లొసుగులు మొదలయ్యాయి. గత ఆరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 52 లక్షల లావాదేవీలను సీసీఎల్ఏ ఆడిట్ చేయగా.. అందులో 4,300 లావాదేవీల్లో నగదు వ్యత్యాసం ఉన్నట్లు తేలింది. సుమారు రూ. 42 కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి ఆ సొమ్మును మీసేవ కేంద్రాల నిర్వాహకులు, కొందరు మధ్యవర్తులు తమ ఖాతాలకు మళ్లించుకున్నట్లు అధికారులు గుర్తించారు. రిజిస్ట్రేషన్ శాఖలో ప్రతి చలానాను మూడు దశల్లో తనిఖీ చేసే పటిష్టమైన వ్యవస్థ ఉంది. కానీ రెవెన్యూ శాఖ పరిధిలోని అప్పటి ధరణి, ప్రస్తుత భూ భారతి పోర్టల్‌లో అటువంటి క్రాస్-చెక్ వ్యవస్థ లేదు. మీసేవ నిర్వాహకులు ఇచ్చే ఇన్‌పుట్స్‌ను లేదా వారు జనరేట్ చేసే చలానా మొత్తాన్ని సరిచూసే సాంకేతిక పరిజ్ఞానాన్ని పోర్టల్‌కు అనుసంధానం చేయలేదు. రిజిస్ట్రేషన్ శాఖలో మార్కెట్ విలువ ప్రకారం స్టాంప్ డ్యూటీ లెక్కిస్తారు. కానీ రెవెన్యూలో మాత్రం తక్కువ విలువనే పరిగణనలోకి తీసుకునే వెసులుబాటు ఉండటం అక్రమార్కులకు వరంగా మారింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఆడిట్ జరగకపోవడం వల్ల ఈ అక్రమాలు నిర్విఘ్నంగా సాగాయి. ఎమ్మార్వో కార్యాలయాల్లో రోజువారీ రిజిస్ట్రేషన్లు, జమైన చలానా సొమ్మును సరిచూసే వ్యవస్థ లేకపోవడం మరో ప్రధాన లోపం. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,300 అవకతవకల లావాదేవీల్లో ఎక్కువగా రంగారెడ్డి జిల్లాలోనే 2,100 లావాదేవీలు జరిగాయని సీసీఎల్ఏ డీఎస్ లోకేష్ కుమార్ తెలిపారు. ఆ తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,300, జనగామ, ఇతర జిల్లాల్లో మిగిలిన 900 లావాదేవీల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ స్కామ్ తీవ్రతను గుర్తించిన సీసీఎల్ఏ.. పక్కదారి పట్టిన రూ. 42 కోట్లను వెంటనే రికవరీ చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండేందుకు భూ భారతి పోర్టల్‌ను రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌తో అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కాంగ్రెస్‌లో బయటపడ్డ విభేదాలు స్టేజిపైనే కొట్టుకున్న హస్తం నాయకులు



**తొలి అక్షరం/పెద్దపల్లి, జనవరి11:** పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. గోదావరిఖనిలో ఆదివారం జరిగిన ఇందిరమ్మ పట్టాల పంపిణీ సభలో ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య ఘర్షణ జరిగింది.గోదావరిఖనిలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. వీరు కార్యక్రమానికి హాజరై సభపై నుంచి కిందకు దిగిన అనంతరం ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య వేదికపైనే తోపులాట జరిగింది. ఇద్దరు నాయకుల మధ్య మొదలైన వాగ్వాదం ముదిరి ఘర్షణకు దిగింది. సభా వేదికపైనే ఒకరిపై ఒకరు పిడిగుద్దులు గుప్పించుకున్నారు. ఈ ఘటనతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరం నెలకొంది.గోదావరిఖనిలోని ఒకే డివిజన్‌కు చెందిన ఇద్దరు నాయకుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. అయితే ఆ గొడవలు ఈ సమావేశంలో బయపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరైన వేదికపై ఇలాంటి ప్రవర్తన ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. "ఇదేనా సభా మర్యాదలు..? ఇదేనా మంత్రులకు ఇచ్చే గౌరవం? స్థానిక ఎమ్మెల్యేకు ఇచ్చే విలువ ఇదేనా?" అంటూ పలువురు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. జిల్లా మంత్రులు పాల్గొన్న సమావేశాల్లో నాయకులు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. స్టేజీపై ఘర్షణకు దిగడం పార్టీకి ఎంత నష్టం చేస్తుందన్న అంశంపై కూడా చర్చ సాగుతోంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఇంత జరిగినా, పలు సంఘటనలు పునరావృతమైనా, సదరు ఎం దుకు చర్యలు తీసుకోవడం లేదన్నది ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలింది. పార్టీ అధిష్టానం, జిల్లా నాయకత్వం ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# సంక్రాంతి పండుగతో ఖాళీ అవుతున్న హైదరాబాద్




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి11:** సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు. భాగ్యనగరం పల్లె బాట పడుతుంది. ఈ ఏడాది కూడా అదే దృశ్యం పునరావృతమవుతోంది. నగరంలోని ప్రధాన బస్టాం డ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. గడిచిన మూడు రోజుల్లోనే నగరం నుంచి సుమారు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు తమ స్వగ్రామాలకు తరలివెళ్లారు.బస్టాండ్ల వద్ద భారీ రద్దీ.భాగ్యనగరం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఇతర జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన కూడళ్లు కిటకిట లాడుతున్నాయి. ప్రధాన కేంద్రాలైన దిల్‌సుక్ నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్, జేబీఎస్ బస్టాండ్లలో ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. బస్టాండ్లు ప్రయాణికులతో నిండిపోయినప్పటికీ.. సమయానికి బస్సులు రాకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బస్టాండ్లలో కిక్కిరిసిన ప్రయాణికులుస్వగ్రామాలకు వెళ్లేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో బయలుదేరడంతో బస్టాండ్లన్నీ రద్దీగా మారాయి. టిక్కెట్లు దొరక్క, బస్సుల కోసం గంటల తరబడి వేచి చూస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలతో వచ్చిన వారైతే.. మరిన్ని తీవ్ర అవస్థలు పడుతున్నారు.రైళ్లు, బస్సుల్లో 'నో వేకెన్సీ'ప్రయాణికుల డిమాండ్ భారీగా పెరగడంతో రేపటి వరకు బస్సులు, రైళ్లలో అన్ని రిజర్వేషన్లు పూర్తిగా ఫుల్ అయ్యాయి. ఆన్‌లైన్, కౌంటర్ రిజర్వేషన్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఆర్టీసీ, రైల్వే శాఖలు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్న ప్పటికీ, ప్రయాణికుల సంఖ్యకు అవి సరిపోవడం లేదు. రేపటి వరకు అన్ని ప్రధాన రైళు ,, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు పూర్తిగా నిండిపోయాయిసమయానికి రాని బస్సులు..సమయానికి బస్సులు రాకపోవడం ప్రయాణికుల సమస్యలను మరింత పెంచుతోంది. షెడ్యూల్ ప్రకారం బస్సులు నడవకపోవడంతో బస్టాండ్లలో గందరగోళం నెలకొంది. కొన్నిచోట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికా రులను ప్రశ్నించారు.అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి..ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రద్దీని నియంత్రించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ..రిజర్వేషన్లు దొరక్కపోవడంతో చాలా మంది ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్నే అవకాశంగా తీసుకుని.. ప్రైవేట్ బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వాహనాల్లో సీట్లు దొరకని ప్రయాణికులు చేసేదేమీ లేక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అదునుగా చేసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు.. సాధారణ చార్జీల కంటే మూడు రెట్లు అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణికుల నుంచి రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి.

# సంచలన నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్ మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ


10-01-2026

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి జనసేన సిద్ధం



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి11:** తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వేడితో రసవత్తరంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య సాగుతున్న త్రిముఖ పోరులోకి ఇప్పుడు జనసేన పార్టీ సంచలన ఎంట్రీ ఇచ్చింది. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల ఫలితాల ఉత్సాహంతో పార్టీలన్నీ పురపాలక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ.. పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన ఒంటరిగా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా జనసేన అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. గత ఎన్నికల్లో బీజేపీతో కలిసి సాగిన జనసేన.. ఈసారి త్వరలో తెలంగాణలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేయాలని భావిస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు గాను బూత్ స్థాయి నుండి కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జనవరి 10వ తేదీన విడుదల చేసిన ప్రకటనలో.. జనసైనికులు, వీరమహిళలు ఎన్నికల ప్రచారానికి సమరోత్సాహంతో సిద్ధం కావాలని పార్టీ పిలుపునిచ్చింది. జనసేన పోటీ వల్ల ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో ఓట్లు చీలిపోయే అవకాశం ఉంది. ఇది అధికార కాంగ్రెస్ లేదా ప్రతిపక్ష బీజేపీ, విశ్లేషకులకు అంతుచిక్కని ప్రశ్నగా మారింది. మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరుగుతాయి కాబట్టి.. ఇది ప్రతి పార్టీకి ప్రతిష్టాత్మకమైన అంశంగా చెప్పుకోవచ్చు. సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్.. అదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. ప్రభుత్వ పథకాలు, రుణమాఫీ వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పట్టణ ఓటర్లను ఆకట్టుకో వాలని చూస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన బీఆర్ఎస్, మున్సిపల్ ఎన్నికల ద్వారా తమ పట్టును మళ్ళీ నిరూపిం చుకో వాలని వ్యూహాలు రచిస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిసర మున్సిపాలిటీలపై గులాబీ పార్టీ భారీ ఆశలు పెట్టుకుంది.

## 2.50 కోట్లు సైబర్ నేరగాల్లో వలలో జేడీ భార్య



**తొలి అక్షరం/హైదరాబాద్:జనవరి11:** సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ భార్య ఊర్మిళ సైబర్ మోసగాళ్ల చేతిలో తీవ్రమైన ఆర్థిక మోసానికి గురయ్యారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మబలికిన నేరగాళ్లు ఆమె నుంచి మొత్తం రూ.2.58 కోట్లను దోచుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వార్త బయటకు రావడంతో అందరూ షాక్‌కు గురవుతున్నారు. ఊర్మిళకు వాట్సాప్ ద్వారా మోసగాళ్లు ఒక సందేశం పంపి, తాము సూచించే మార్గంలో పెట్టుబడి పెడితే తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలు వస్తాయని వాగ్దానం చేశారు. తర్వాత ఆమెను 'స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్స్చేంజ్ 20' అనే వాట్సాప్ గ్రూప్‌లో చేర్చారు. ఈ గ్రూప్‌లో దినేష్ సింగ్ అనే వ్యక్తి 500 శాతం లాభం ఖాయమని చెబుతూ నమ్మకాన్ని పెంచేందుకు స్క్రీన్‌షాట్లు కూడా పంపాడు. అదే గ్రూపులో మరో మహిళ లాభాలు వచ్చాయంటూ నటించి మరింత నమ్మించింది.ఈ నమ్మకంతో ఊర్మిళ, ఆ నేరగాళ్లు సూచించినట్లు ఆపిల్ స్టోర్‌లో ఉన్నట్లు కనిపించే 'వీజఖ×జ్ జవీ' అనే నకిలీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఆ తరువాత డిసెంబర్ 24 నుంచి జనవరి 5 వరకు పలు బదిలీల రూపంలో మొత్తం రూ.2.58 కోట్లను ఆ ముఠా చెప్పిన ఖాతాలకు పంపించారు. దీనిలో తన స్వంత బంగారం మాత్రమే కాకుండా భర్త లక్ష్మీనారాయణకు చెందిన బంగారాన్ని కూడా తాకట్టు పెట్టి తీసుకున్న డబ్బు ఉన్నట్లు తెలుస్తోంది.యాప్‌లో లాభాలు కనిపిస్తున్నప్పటికీ, డబ్బును వెనక్కి తీసుకునే అవకాశం లేకపోవడంతో తాను మోసపోయానని ఊర్మిళ గ్రహించి వెంటనే విజాగ్ సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించారు. పోలీసులు ఫిర్యాదు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా బాధితురాలు పంపిన డబ్బు మ్యూల్ అకౌంట్లకు మళ్లించబడినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఆ ఖాతాలను ట్రేస్ చేస్తూ, నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# బుర్కా ధరించిన అమ్మాయిని పార్టీ అధ్యక్షులు చేయండి



**తొలి అక్షరం/హైదరాబాద్:జనవరి11:** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల చేసిన వ్యాఖ్యల్లో, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని, భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ కూడా భారత ప్రధాని అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్య దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది.ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మరియు బీజేపీ నేత బండి సంజయ్ ఘాటుగా స్పందిం చారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావాలని చెప్పే ముందు, పార్టీ లోపలే మహిళలకు పదవులు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బురా ధరించిన మహిళను అధ్యక్షురాలి గా నియమించే ధైర్యం ఒవైసీకి ఉందా అని ప్రశ్నించారు.ఇక ఇప్పటి వరక పార్టీ మహిళలకు ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో వివరించాలని సవాల్ చేశారు. మీమా లేదా వీూ టికెట్లు ఎంతమంది ముస్లిం మహిళలకు ఇవ్వబడినాయో, నిర్ణయాధికార కమిటీల్లో వారి ప్రాతినిధ్యం ఎంత ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం నినాదాలతో సాధికారత రాదని, ఆచరణలో కనిపించాలని విమర్శించారు.2018లో పాతబస్తీలో బీజేపీ తరఫున నిలబెట్టిన ముస్లిం మహిళ అభ్యర్థి షాజాదీ సయ్యద్‌ను బెదిరించి ఓడించిందని బండి సంజయ్ ఆరోపించారు. ప్రస్తుతం ఆమె జాతీయ మైనారిటీల కమిషన్‌లో పనిచేస్తున్నారని గుర్తు చేశారు.బండి సంజయ్ తన వ్యాఖ్యల్లో బీజేపీ తీసుకున్న మహిళ సాధికారత చర్యలను హైలైట్ చేశారు. ట్రిపుల్ తలాక్ రద్దు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, గృహాలు, సంక్షేమ పథకాలు ఇవన్నీ ముస్లిం మహిళలకు నిజమైన స్వేచ్ఛనిచ్చా యని చెప్పారు. చాలామంది ముస్లిం మహిళలు ప్రధాని మోదీని తమ సోదరుడిగా భావిస్తున్నా రని పేర్కొన్నారు.చివరిగా, మహిళలపై ఇళ్లలోనూ పార్టీ లోనూ ఆంక్షలు విధిస్తుందని బండి సంజయ్ విమర్శిం చారు. ఒవైసీ సాధికారత మాటలు వాస్తవానికి విరుద్ధ మని అన్నారు. అయితే ఒవైసీ చేసిన వ్యాఖ్యల సారాంశం రాజ్యాంగ సమానత్వం భారత దేశ ప్రత్యేకత, ఇక్కడ ప్రతి ఒక్కరి కీ ప్రధాని అవకాశం ఉంది అనే అంశం స్పష్టమవుతుంది.

## అధికార పార్టీతో చిల్లిగవ్వ లాభం లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్:జనవరి11:** అధికార కాంగ్రెస్ పార్టీతో చిల్లిగవ్వ కూడా లాభం లేదని బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి విమర్శించారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి నేతలు గుడ్ బై చెబుతున్నారని అన్నారు. బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గులాబీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష అని జనం బలంగా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రాజేంద్రనగర్‌కు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. రాజేంద్ర నగర్‌కు మెట్రో రాకుండా చేశారని మండిపడ్డారు. బండ్లగూడ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో వేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని పేర్కొన్నారు. సైబరాబాద్‌కు మకుటం లాంటి ప్రాంతం మనది అని వ్యాఖ్యానించారు. సైబరాబాద్ నుంచి హైదరాబాద్‌కు పోదామా అని ప్రశ్నించారు.

# ప్రజల్లో కేసీఆర్ రుణం తీర్చుకోవాలనే తపన




**తొలి అక్షరం/సూర్యాపేట జిల్లా :జనవరి11:** కాంగ్రెస్ పార్టీనే ప్రజల శత్రువు..అభివృద్ధి కావాలన్నా..అరాచకాలు కావాలన్నా.. మోసకారి కాంగ్రెస్‌ను ఓడించండి.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు మద్దతివ్వండి..ఇదే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సైనికుల స్లోగన్.. అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి జగదీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014కు ముందు ఎట్లున్నదో.. ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలన అట్లనే ఉన్నది.. అరాచకాలు, కబ్జాలు, బెదిరింపులు, అక్రమ కేసులు పెరిగినయ్.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయింద్రు.. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల్లో హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారు.. మోసకారి కాంగ్రెస్‌ను ఓడగొట్టాలనే ప్రజలు కంకణ బద్దులై ఉన్నారు.. సంక్రాతి కంటే ముందే పట్టణాల్లో పండుగ వాతావరణం మొదలైంది.. కారు గుర్తు కనబడితే చాలు ఓటేసేందుకు అంతా సిద్దమంటున్నారని చెప్పారు.చంద్రబాబును సంతృప్తి పరచడమే రేవంత్ లక్ష్యం.కేసీఆర్ రుణం తీర్చుకోవాలనే తపన ప్రజల్లో కనబడుతుంది.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయి. చంద్రబాబు, రేవంత్‌వి చీకటి ఒప్పందాలు.. తమ రాజకీయ అవసరాల కొరకే అమ్ముడుపోతున్నాడు. కృష్ణా, గోదారి జలాలను ఆంధ్రకు దోచిపెడుతున్నరు.. బణకచర్ల పేరుమార్చి.. నల్లమల్ల సాగర్ అంటున్నారు. దానికి ఏ పేరు పెట్టినా జరిగేది తెలంగాణ నీళ్ల దోపిడే.. చంద్రబాబును సంతృప్తి పరచడమే రేవంత్ లక్ష్యం.. రాజకీయ అవసరాల కొరకే మన నీళ్లను దోచి పెడుతున్నారు.. మొదటి నుంచి కూడా తెలంగాణకు జాతీయ పార్టీలే శత్రువులు.. ఎట్టి పరిస్థితిలోనూ తెలంగాణ నీటి హక్కులను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

# దీక్షకుంట్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని దిక్షకుంట్ల గ్రామములో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బూలక్ష్మి- రంజిత్ ఏర్పాటు చేసిన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుసింగం ప్రశాంత్, దీక్షకుంట్ల గ్రామ సర్పంచ్ సర్పంచ్ జమండ్ల భూలక్ష్మి (రంజిత్)పులి నవీన్ గౌడ్ వార్డ్ సభ్యులు చీర కిరణ్ బండారి సరిత,భిక్షపతి కనుకూల నవ్య రంజిత్ మనుబోతుల నరసమ్మ యాకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రావులపేల్లి సంగయ్య, రావులపెల్లి రాజు కుమార్, వాళ్ళజి అనిల్, తదితర గ్రామస్తులు యూత్ నాయకులు. మేనేజ్మెంట్ సభ్యులు ముసుకు రూత్విక్, పశీతంగి సాయికుమార్, బండారి సాయి కుమార్, పొనకంటీ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత జాటోత్ నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతూ మంగమ్మ - శ్రీనివాస్





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 11:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ తండాలో జాటోతూ నరసింహ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ శ్రీమతి కునుసోతు మంగమ్మ -శ్రీను, కునుసోతు మోహన్ , కునుసోతు బాబా, రాగ్య , మోత్యా, తిరుమల, శంకర్, రంగమ్మ, సొంలి , మీన ,శీను,బానోతు వెంకన్న , వీర, బాలు, బోడ రంగమ్మ , భద్రమ్మ, నీల, అజ్మీరా చిలకమ్మ, గుగులోతు హచమ్మ తదితరులు వారి పార్థివదేహానికి పూలమాలవేసి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.

# బండి కట్టయ్య యాదవ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి




**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 11:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బండి వెంకన్న యాదవ్ తండ్రి బండి కట్టయ్య యాదవ్ (సీనియర్ మెకానిక్ ) అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతుదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న ,పార్టీ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్ ,సీనియర్ నాయకులు బొల్లబోయిన వీరాస్వామి,గౌడ సంఘం మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కారింగుల సురేష్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య,ఈదునూరి వెంకన్న మాజీ వార్డ్ సభ్యులు బండారి రమేష్,ఈదునూరి దిలీప్, రేగుల అశోక్,గంద్రకోటి నరేందర్,ఈదునూరి వినయ్,రాపాక విజేందర్, దొంగల అశోక్,మార్క వెంకటేష్, ఆకులపెల్లి నరేష్,మాతంగి కిషోర్ మరియు యూత్ నాయకులు తదితరులు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.



# నెక్కొండ శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా కూడారై ఉత్సవం

- ప్రత్యేక పాత్రల్లో ప్రసాద నైవేద్యంకుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు.







**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కూడారై ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా 27 వ, రోజున గోదాదేవి స్తుతించిన పాశురాలని పాడారు. నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో తొలిసారిగా ఈ కూడారై ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ ఉత్సవం ఆండాళ్ అమ్మవారు రచించిన తిరుప్పావైలోని 27వ పాశురం "కూడారై వెల్లుం" ఆధారంగా జరిపించడం విశేషం.ఉత్సవ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీమన్నారాయణ స్వామి మరియు ఆండాళ్ అమ్మవారికి విశేష సేవలు నిర్వహించారు. అనంతరం తిరుప్పావై పాశురాల పారాయణం భక్తి భావంతో కొనసాగింది. అమ్మవారికి కుంకుమ పూజలు చేశార్కు, ప్రత్యేక పాత్రల్లో ప్రసాద నైవేద్యం ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.కూడారై ఉత్సవంలో ప్రత్యేకంగా ధనుర్మాసం కోసమే ఉంచిన పవిత్ర పాత్రల్లో ప్రసాదం తయారు చేసి దేవతా మూర్తులకు నివేదించారు.కొత్త పాత్రలను ఉత్సవానికి ముందు శుద్ధి చేసి ప్రత్యేకంగా వినియోగించడం సంప్రదాయంగా కొనసాగుతోంది.పాలు, బెల్లం, నెయ్యితో తయారు చేసిన పాయసం, ప్రసాదాలను భక్తితో నివేదించారు.ధనుర్మాస ఉత్సవం చివరి రోజుల్లో జరిగే ఉత్సవం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రసాద స్వీకరణతో కుటుంబ శాంతి, ఐశ్వర్యం, సంతాన భాగ్యం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారని ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి తెలిపారు. మహిళా భక్తులు లక్ష్మీనారాయణలను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ కోలాటం ఆడి పాడి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి, శ్రీరామలింగేశ్వర సేవా సమితి బాధ్యులు డింగరి శేష పవన్ కుమార్, గన్ను రాము, నంగునూరి భాస్కరరావు, గందె రాజు, వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బండి కట్టయ్య పార్దివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 11:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు మోటార్ మెకానిక్ బండి కట్టయ్య ఉదయం మృతిచేందగా వారి పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కొనిజెటి బిక్షపతి సోషల్ మీడియా మండల కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి,నెక్కొండ మేజర్ గ్రామ వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, మహ్మద్ అమీర్ చల్లా విష్ణు రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూసినా శ్రీనివాస్ చల్లా రగోత్తం రెడ్డి, వడ్డే సూర్యనారాయణ, రామరాపు రాము వడ్డే సంతోష్ దంతల అశోక్,వనం యాకంతం,తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, రావుల తిరుమల్ రెడ్డి బాల్నే ప్రశాంత్ తదితరులు పార్దివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సోమనబోయిన భద్రమ్మ మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 11:** రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు సోమనబోయిన సుధాకర్ యాదవ్ తల్లి సోమనబోయిన భద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కక్కిరేణి గ్రామంలోని సుధాకర్ యాదవ్ నివాసం వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు బందెల రాములు పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచ్ పిట్టె కృష్ణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు రమేష్ వార్డు మెంబర్లు కన్నబోయిన వెంకటేశం ముద్రబోయిన శ్రీశైలం నాయకులు లక్ష్మయ్య మహేష్ యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# విసిన్ ప్లే స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**హన్మకొండ:** హన్మకొండ కుమార్ పల్లి మార్కెట్ రోడ్డు లోని విసిన్ ప్లే స్కూల్ లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం విసిన్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ అంజూమ్ బేగం ఆధ్వర్యంలో తెలుగు ప్రజలు జరుపుకునే సంక్రాంతి పండుగ విశిష్టతను పిల్లలకు తెలిసేలా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ తడూరి దీప్తి పాల్గొని మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ తెలుగు రాష్ట్రల్లో ఎక్కువగా జరుకుంటారని అన్నారు. సంక్రాంతి అనగానే గుర్తుకొచ్చేది రంగురంగుల కలర్లతో ముగ్గులు, పిండి వంటలు, బంధువులతో కలిసి కుటుంబమంతా సంక్రాంతి పండుగ జరుపుకుంటారని ఈ పండుగ వేళ వారి కష్టసుఖాలను మైమర్చిపోయి ఆనందంగా గడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ నుజత్ ఫాతిమా, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో గ్రామంలోని వీధి లైట్లు ఏర్పాటు..

- స్థానిక సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/జనవరి 11:** నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండలపరిధిలోని, గారకుం టపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్, గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలోని సుమారు 30000 వేల రూ.లు తన సొంత ఖర్చులతో వీధి లైట్లను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వీధిలో గత కొంతకాలంగా వీధిలైట్లు సరిగ్గా లేకపోవడం వలన రాత్రి వేళల్లో ప్రజలు, వృద్ధులు, పిల్లలు నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చీకటి కారణం గా దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. సమస్యలపై ప్రత్యక దృష్టిసారించి, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, ప్రజా సేవే ద్వేయంగా పనిచేస్తానని, నిరంతరం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

# మునిపంపుల గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 11:** మునిపంపుల గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘానికి చెందిన కాయ వారి కుటుంబ సభ్యుల కమిటి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ తన నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగపుత్రులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం మునిపంపుల గంగపుత్రులు కాయ వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాయ ఆంజనేయులు,కాయ ఉపేందర్ఉప్పలయ్య,కాయ ఉపేందర్, కాయ రాము, కాయ సాయిబాబు, కాయ గణేష్, కాయ మధుబాబు, కాయ సాయినాథ్, కాయ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఆర్థిక సాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి 11:** మాడ్గులపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి సంతోష్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. వైద్య ఆరోగ్య ఖర్చుల కోసం 30,000 రూ. ఆర్థికసహాయం స్థానిక సర్పంచ్ అర్రూరి నరేష్ ఆదివారం అందజేశారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న,కాంగ్రెస్ నాయకులు మంత్రాల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహా, పూరిబింది సుధీర్,కార్యకర్తలు పాల్గొని సంతోష్ రెడ్డిని పరామర్శించారు.

## షేక్ ఇమాం అలీ కుమారుడి వివాహ వలిమాకు హాజరై ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు నల్లమోతు సిద్దార్థ



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/జనవరి 11:** మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన షేక్ ఇమాం అలీ కుమారుడి వివాహ వలిమా కార్యక్రమం తన స్వగృహము నందు జరిగింది. ఇట్టి వలిమాకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై నవ వరుడిని ఆశిర్వదించారు.ఈ కార్యక్రమంలో పాలుట్ల బాబయ్య, జేర్రిపోతుల రాములు గౌడ్, మౌలాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్లను బేషరతుగా విధులలోకి తీసుకోవాలి: రొండి శ్రీనివాస్



**తొలి అక్షరం/మాడుగులపల్లి/ జనవరి 1:** మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య,గజలాపురం గ్రామానికి చెందిన కుక్కమూడి వెంకటయ్యలను కొత్తగా గెలిసిన సర్పంచులు కావాలని కక్షపూరితంగా ఇటీవల విధుల నుండి తొలగించడం జరిగింది అన్నారు. వారిని రాజకీయ పరమైన ఒత్తిళ్లకు గురి చేయకుండా వెంటనే తిరిగి విధులలోకి తీసుకో వాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ ఆదివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎలిజాల రమేష్,సిఐటియు కమిటీ సభ్యుడు బొల్లంపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి

● సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 11:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ రామన్నపేట పట్టణ కేంద్రంలో గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ గత వంద సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి వారి ఇబ్బందులను,ఒడిదుడుకులను పరిష్కరించడం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు.ఆనాడు భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి భూమి లేని నిరుపేదలకు భూములను పంచిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు.ఎందరో అమరవీరుల త్యాగఫలం ఈ శతజయంతి ముగింపు ఉత్సవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామచంద్రం,సిపిఐ పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి,సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య,ఊట్కూరి భగవంత,గంగాపురం వెంకటయ్య,గంగాపురం యాదయ్య,వీరమల్ల ముత్తయ్య,సంగిశెట్టి పాండు,ఊట్కూరి కృష్ణ,ఎర్ర బిక్షపతి, ఏనూతుల రమేష్,వీసం గాలయ్య, సిహెచ్ మల్లయ్య,రచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల చైతన్య సదస్సులో మూడు కీలక తీర్మానాలు

తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 11:** గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్, తెలంగాణ సర్పంచుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 10, 11 తేదీల్లో రంగారెడ్డి జిల్లా పరిషత్ హాల్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు రెండో రోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి మూడు ప్రధాన తీర్మానాలను ఎకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు తగిన నిధులు లేక విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి నెలకొందని, అందువల్ల గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోరారు. అలాగే కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు తక్షణమే పంచాయతీ భవనాలను మంజూరు చేయాలని, ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రకటించిన నిధులను వెంటనే విడుదల చేయాలని తీర్మానించారు.ఈ మూడు డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఈ సదస్సు సందర్భంగా రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా లక్నాపురం శివ శంకర్ రెడ్డి (శివ రెడ్డి), కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా మాధవి రాంరెడ్డిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా ఈ. రవి, జే. పద్మ కృష్ణలను, జిల్లా ఉపాధ్యక్షులుగా గోటికె గోపాల్ రెడ్డి, జక్క రవీందర్ రెడ్డి, బొప్పిడి గోపాల్‌లను నియమించారు. కార్య నిర్వాహక కార్యదర్శిగా మూడవత్ శ్రీనును ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో సర్పంచులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## అభిమాని విజయ్‌కు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

● నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దీవించిన ఎమ్మెల్సీ



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 11:** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తన వీరాభిమాని, పార్టీ యువ నాయకుడు విజయ్‌కు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దీవించి, సమాజానికి మరింత సేవలందిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...విజయ్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న నిబద్ధత గల కార్యకర్తగా గుర్తింపు పొందారని కొనియాడారు.ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారని అన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని నాయకత్వ లక్షణాలు ప్రదర్శిస్తూ రాజకీయంగా ఎదగాలని కోరారు.

## ఎన్నికల హామీలు గాలిలో కలిశాయా?...వడ్డెర కులాల డిమాండ్

● వడ్డెర కులాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● వడ్డెర స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్డెర దేవేందర్




**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 11:** సైరా నరసింహారెడ్డి సరసన బ్రిటిష్ పాలకులకు ఎదిరించి తొలి స్వాతంత్ర సమరంలో పోరాడిన మహాయోధుడు వడ్డెర ఓబన్నకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం హర్షణీయమని వడ్డెర స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్డెర దేవేందర్ అన్నారు.వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా పట్టణ కూడలిలో ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ...నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లలో వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణమన్నారు. రవీంద్రభారతిలో మంత్రుల ఆధ్వర్యంలో కూడా జయంతి వేడుకలు జరగడం ఆయన త్యాగాలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు.సైరా నరసింహారెడ్డి తో కలిసి బ్రిటిష్ సైన్యంపై తిరుగుబాటు చేసి దేశ స్వాతంత్ర్యానికి తన ప్రాణాలను అర్పించిన తొలి యోధుడు వడ్డెర ఓబన్న అని కొనియాడారు. తెల్లదొరలపై ధైర్యంగా పోరాడి అనేకమందిని హతమార్చిన ధీరుడిగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు.అయితే వడ్డెర కులాలను ఇప్పటికే దేశంలోని 14 రాష్ట్రాల్లో ఎస్సీలుగా గుర్తించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇప్పటికీ గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వడ్డెర కులాల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఆ హామీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డి. దేవేందర్,జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణయ్య,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను, ఫరూక్ నగర్ మండల్ అధ్యక్షుడు అలకుంట హనుమంతు,ఉపాధ్యక్షుడుపల్లపు రాజు, కేశంపేట అధ్యక్షుడు వల్లెపు నరేష్, ఉపాధ్యక్షుడుమహేష్,వడ్డెర యూనియన్ నాయకులు దేవేందర్,యాదయ్య, నరేష్, మహేష్, రాఘవేదర్, శ్రీకాంత్,సంతోష్ శ్రీను,హనుమంతు, రమేష్,చంద్రయ్య,స్వామిశ్రీను, రాజు, కృష్ణ, నర్సింహులు,ఆంజనేయులు,కుమార్, కృష్ణయ్య,యాదయ్య,శ్రీను,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహిళల ముగ్గుల సందడి

● విజేతలకు 1వ బహుమతి 4వేలు , 2వ బహుమతి 3 రూ అందజేత








**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 11:** షాద్‌నగర్ పద్మశాలి సంఘం మహిళా కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంఘ భవనంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళా కమిటీ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ ప్రాంగణం అంతా రంగురంగుల ముగ్గులతో కళకళలాడింది. పద్మశాలి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలు, రంగులు, సంప్రదాయ నమూనాలతో ముగ్గులు వేసి తమ సృజనాత్మకత కళను ప్రదర్శించారు.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంస్కృతి సంప్రదాయాలకు జీవం పోసేలా ప్రతిభను అద్భుతంగా తీర్చిదిద్దారు.ఈ పోటీలకు జడ్జీలుగా బాలానగర్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌకుంట్ల సౌమ్య, పద్మశాలి సంఘం మహిళా మాజీ ప్రధాన కార్యదర్శి ఒగ్గు స్వాతి వ్యవహరించి, ముగ్గుల అందం, సృజనాత్మకత, శుభ్రత ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు.మొదటి బహుమతి పులిజాల మౌనికకు రూ.4,000, రెండో బహుమతి ఇస్నగారి మౌనికకు రూ.3,000, మూడో బహుమతి మునగపాటి ఐశ్వర్య, ఇస్నగారి నవనీతకు జడ్జీల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... సంక్రాంతి అంటేనే ముగ్గులు గుర్తుకొస్తాయని,ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఐక్యతను పెంచడంతో పాటు సంప్రదాయాన్ని కాపాడుతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కోట జనార్ధన్, పాలది నరహరి, దాస కృష్ణయ్య, బాస ఆంజనేయులు, వర్కల శ్రీనివాస్, బాస రాజేందర్, ఇస్నగారి అంజయ్య, ఒగ్గు బలప్రసాద్, భువనగిరి భాస్కర్, పాలది శివ, సిలివేరి బిక్షపతి, సాక రాములు, ఏలూరి లింగం, ఇస్నగారి హరికుమార్, కోట విశ్వనాథం, కాకుంట్ల శ్రీధర్‌తో పాటు మహిళా సభ్యులు రమ్య, రాణి, భాగ్యరేఖ, వసంత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యోగతో ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం: పానుగంటి శశిధర్

● పంతంజలి యోగా ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసిన సర్టిఫికెట్లు ప్రధానం

● గ్రామాల వారీగా యోగ ఉపాధ్యాయినీల నియామకం



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి11:** పతంజలి యోగ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పానుగంటి శశిధర్ , భారత్ స్వాభిమాని షాద్‌నగర్ కార్యదర్శి సూరం రామయ్య ఆధ్వర్యంలో పంతంజలి యోగాల్లో ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసిన ఉపాధ్యాయినీలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్లను సూరం రామయ్య ఉపాధ్యాయినీలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పానుగంటి శశిధర్ మాట్లాడుతూ... పతంజలి యోగ ద్వారా సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంచడమే లక్ష్యమని తెలిపారు. యోగా అనేది ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా విద్యార్థులలో యోగా అభ్యాసం ద్వారా శారీరక మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యోగా శిక్షణతో సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సూరం రామయ్య మాట్లాడుతూ... పతంజలి యోగ సమితి ద్వారా శిక్షణ పొందిన ఉపాధ్యాయినీలు తమ తమ ప్రాంతాల్లో విద్యార్థులకు యోగా అభ్యాసం నేర్పి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.పతంజలి యోగ సమితి తరపున లత (చౌదర్‌గూడ), రేణుక (కొత్తూర్), కావేరి (నానాజిపూర్), వనజ (షాద్‌నగర్) మరియు జయసుధ (షాద్‌నగర్)లను వివిధ గ్రామాల్లో పాఠశాలల్లో యోగా బోధించేందుకు అర్హులుగా గుర్తించి సర్టిఫికెట్లు ప్రదానం చేసినట్లు తెలిపారు. నూతనంగా శిక్షణ పొందిన వారు మాట్లాడుతూ... తమ వంతుగా తన ప్రాంతాలలో సమాజానికి శక్తి వాంఛనా లేకుండా కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా క్షేత్రస్థాయి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి వీధి వీధిలో భాగస్వామ్యం అయ్యేలా తమ వంతు పాత్ర పోషిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి సభ్యులు, యోగా సాధకులు పాల్గొన్నారు.





# జాతీయ స్థాయిలో పారా త్రోబాల్‌కు ఎంపికైన నెక్కొండ ఆణిముత్యం







**- బాల్యం నుంచే పోలియోతో అయినా ఆటల్లో ఆత్మవిశ్వాసపు దూకుడు**

**- తెలంగాణ తెలుగు తేజానికి దాతల సాయం కోసం ఎదురుచూపు**

**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన తెలుగు తేజం కాలుకు రాడ్లో చేతుల్లో మెడల్స్వికలాంగుడిగా కాదౌ విజేతగా నిలిచాడుశరీరాన్ని గాయాలు ఆపగలవౌ సంకల్పాన్ని కాదుఅవరోధాలే ఆయుధాలైన క్రీడాకారుడుపరాజయాన్ని పాదాలకింద తొక్కిన పారా అథ్లెట్.శ్రీలంకలో పారా త్రోబాల్ పోటీల్లో సిల్వర్ మెడల్ఫిబ్రవరి 14 నుండి 18 వరకు ఇండోనేషియా ప్రయాణానికి ఆర్థిక భారం దాతల సహాయం కోసం ఎదురుచూపువరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన వికలాంగ క్రీడాకారుడు మంకాల రాజశేఖర్ పట్టుదల, ఆత్మవిశ్వాసం, అద్భుతమైన సంకల్పశక్తికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. అనేక అవరోధాలను అధిగమిస్తూ జాతీయ స్థాయిలో పారా త్రోబాల్‌కు ఎంపికై తన గ్రామానికే కాదౌ యావత్ తెలంగాణకే గర్వకారణంగా మారారు.అయితే, భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనాల్సిన ఈ సమయంలో, ఆర్థిక సహాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ దాతల కోసం ఎదురుచూస్తున్నారు.చదువుతోపాటు ఆటలంటే ప్రాణంగా భావించిన రాజశేఖర్ 2015 నుంచి 2018 వరకు జరిగిన వివిధ వికలాంగుల క్రీడా పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో ఆడాలన్న కలతో ముందుకు సాగుతున్న సమయంలో, 2019లో జరిగిన భయంకరమైన ట్రాక్టర్ ప్రమాదం అతని జీవితాన్నే తలకిందులు చేసింది. ఇప్పటికే పోలియోతో బాధపడుతున్న అతనికి అదే కాలుకు మళ్లీ తీవ్ర గాయాలు కావడంతో రెండు చోట్ల ఎముకలు విరిగి రాడ్లు వేయాల్సి వచ్చింది. ఇంతటితో నా ఆట ముగిసిందా? అనే ఆవేదన అతని మనసును కలిచివేసింది.కానీ, ఓటమిని ఒప్పుకోని మనసుతో, నొప్పిని దిగమింగుకుంటూ, మళ్లీ తిరిగి లేచాడు. 2023లో తిరిగి మైదానంలో అడుగుపెట్టిన రాజశేఖర్‌కు మొదట్లో పరాజయాలే ఎదురయ్యాయి. అయినా వెనుతిరగలేదు. కఠినమైన సాధనతో, అచంచలమైన ఆత్మవిశ్వాసంతో 2024లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పారా త్రోబాల్ పోటీల్లో పతకాలు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు.పడిలేచిన కిరీటంలా అతని ప్రయాణం మారింది.తమిళనాడులో జరిగిన నాలుగో పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్లో అద్భుత ప్రదర్శన చేయడంతో, శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ కప్కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. అక్కడ కూడా తన సత్తా చాటి, దేశానికి సిల్వర్ మెడల్ సాధించి భారత గౌరవాన్ని పెంచాడు.ఈ విజయాలతో ప్రోత్సాహం పొందిన సెలెక్టర్లు, ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు మంకాల రాజశేఖర్‌ను ఎంపిక చేశారు. అయితే, విదేశీ ప్రయాణం, వసతి, శిక్షణ వంటి ఖర్చులకు అవసరమైన నిధులు లేక తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నారు.ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, దాతలు ముందుకొచ్చి సహాయం చేస్తే, నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ వేదికపై భారత జెండాను మరింత ఎత్తుగా ఎగరవేసి, ఎందరో వికలాంగ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తాడని స్థానికులు, క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంద్రేశంలో రీగెయిన్ ఫిజియోథెరపీ కేంద్రం ప్రారంభం



**తొలి అక్షరం/పటాన్ చెరువు జనవరి 11:-** పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రీగెయిన్ ఫిజియోథెరపీ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పటాన్ చెరువు డివిజన్ అధ్యక్షులు నాగరాజ్ యాదవ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి నూతన ఫిజియోథెరపీ కేంద్రాన్ని ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమాదాలు, వృద్ధాప్య సమస్యలు, కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఫిజియోథెరపీ కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సేవలకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శిరీష్, సత్యనారాయణ, రవీంద్ర చారి , మెట్టు ఎల్లేష్ యాదవ్, కార్ రాజు, మెట్టు కళ్యాణ్ యాదవ్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల జూదరులపై మెరుపు దాడి

**● ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**తొలి అక్షరం/గాలివీడు జనవరి 11:-**

లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్‌కు అందిన సమాచారం మేరకు, సదరు గాలివీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జే. నరసింహారెడ్డి తన సిబ్బందితో కలిసి ఆదివారం గాలివీడు మండలం, చీమల చెరువుపల్లి పంచాయితీ, కమలామర్రి, రెడ్డివారిపల్లి, గ్రామంలో కోడిపందెం జూదంపై దాడి చేశారు. కోడిపందెం ఆడుతున్న చల్లా శివ (30), నారాయణ రెడ్డి గారి పల్లి గ్రామం, సంబేపల్లి మండలం, అన్నమయ్య జిల్లా కు చెందిన వ్యక్తితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.13,780 నగదు, రెండు సెల్ ఫోన్లు, రెండు కోడిపుంజులు మరియు ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంది

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**రెండు జిల్లాను కలిపి వరంగల్ మహానగరాన్ని అభివృద్ధి చేయాలి: పౌర సంఘాల డిమాండ్**



**తొలి అక్షరం/హనుమకొండ:** అశాస్త్రీయంగా విభజించబడిన హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఖాజీపేట, హనుమకొండ, వరంగల్ ట్రైసిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి హైదరాబాదు నగరానికి సమాంతరంగా అభివృద్ధి చేయాలనే డిమాండ్ తో తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్, పౌర సంఘాలు సమిష్టిగా ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిలా పార్క్ వద్ద ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించిన నిరసన దీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాజకీయ స్వార్థంతో ఆరు ముక్కలైన వరంగల్ ఉమ్మడి జిల్లాను బాగు చేయడం కోసం జరుగుతున్న ఉద్యమానికి తన మద్దతు ఉంటుందని అన్నారు. అశాస్త్రీయ జిల్లాల విభజనతో వరంగల్ మహా నగరాన్ని ముక్కలు చేసి ప్రజలను, అధికారులను గందరగోళానికి గురిచేశారని ఆయన అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల అభివృద్ధిని అడ్డుకునే విధంగా జిల్లాల విభజన జరిగిందనీ, ఇష్టాతిరీతున విభజన చేసిన జిల్లాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన ఉందని, వరంగల్, హనుమకొండ జిల్లాల సమస్యల గురించి కూడా ముఖ్యమంత్రి పూర్తి అవగాహన ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వరంగల్ కు పూర్వ వైభవం తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుడా చైర్మన్,హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి (ఫోన్ ద్వారా సందేశం), మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వరరావు, సిపిఎం నాయకులు చుక్కయ్య,ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రావు, అమరేందర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటరెడ్డి లు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు పలికి మాట్లాడారు. వరంగల్ నగర చైతన్యాన్ని విచ్చిన్నం చేయడానికి, నాయకుల వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాల కొరకు చారిత్రక, సాంస్కృతిక నగరాన్ని రెండు ముక్కలుగా చేశారని అన్నారు. ప్రభుత్వానికి పూర్తి మద్దతు పలికిన ప్రజల మనోభావాలకు అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం హనుమకొండ వరంగల్ జిల్లాలను వరంగల్ ఒకే జిల్లాగా ప్రకటించడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని, వరంగల్ నగరాన్ని హైదరాబాద్ నగరానికి సమాంతరంగా అభివృద్ధి చెందడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో ఉన్నందున ఫోన్ ద్వారా దీక్షలో కూర్చున్న వారికి తమ సంపూర్ణ మద్దతు పలికారు. గతంలో శాసనసభ్యునిగా మేయర్ గా ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహించిన టి రాజేశ్వరరావు మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు చేసిన తప్పుడు అసంబంధ నిర్ణయాల వలన తెలంగాణ ప్రజలు ముఖ్యంగా వరంగల్ నగర ప్రజలకు అనేక విధాల నష్టాలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అభివృద్ధి నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యత గల ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం గత పాలకులు చేసిన తప్పిదాన్ని సవరించాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా చేస్తామని చిలుక పలుకులు పాలికన గత పాలకులు ఈ నగరాన్ని విద్వాసం చేశారని అందుకే ఓటమిని చవిచూసారని ప్రస్తుత ప్రభుత్వం రెండు జిల్లాలను కలిపి ట్రైసిటీ నగరాన్ని ఒకే జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు భారతీయ జనతా పార్టీ నాయకులు రావు అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ ఆధిపత్య పాలనకు అనుకూలంగా జిల్లాలను విభజించారని వరంగల్ చైతన్యాన్ని విచ్ఛిన్నం చేయడం కొరకే నగరాన్ని రెండు ముక్కలు చేశాడని అందుకే వరంగల్ ప్రజలు గత ఎన్నికలలో బుద్ధి చెప్పారని అన్నారు.ఈ దీక్షలో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, పుల్లూరు సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వివిధ సంఘాల నాయకులు బాబురావు, మల్లారెడ్డి, చాపర్తి కుమార్ గాడ్గే, సోమిడి శ్రీనివాస్, గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారిణి రహే మున్నీసా బేగం, కేయూ ప్రొఫెసర్లు కిష్టయ్య, శోభ, సదానందం, రవీందర్, రేగూరి రామిరెడ్డి, ఎర్రగట్టు స్వామి, సంఘని మల్లేశ్వర్, రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సిఎం పీఠాధిపతికి ఘన సన్మానం



**తొలి అక్షరం/వేంపల్లె జనవరి 11:-** కడప ఆర్ సిఎం పీఠాధిపతి పాల్ ప్రకాష్ కు వేంపల్లెలో ఘనంగా సన్మానించారు. ఆదివారం వేంపల్లె లోని పాములూరు రహదారిలో ఉన్న ఆర్ సిఎం చర్చికి కడప ఆర్ సిఎం పీఠాధిపతి పాల్ ప్రకాష్ విచ్చేయడం జరిగింది. దీంతో వేంపల్లె విచారణ గురువు బాలస్వామి స్వాగతం పలికారు. అనంతరం ఆర్ సిఎం పీఠాధిపతి పాల్ ప్రకాష్ దివ్యబలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జ్ఞాన స్థానం పొందిన రోజు అన్నారు. జాఅబశ్రీశ్రీన స్థానం పొందిన ప్రతి వ్యక్తి శాంతి, ప్రేమ, దయతో జీవించాలని చెప్పారు. జీవితంలో పచ్చని మొక్క వలే భయభక్తులతో కలిగి ఉండాలని కోరారు. హింసకు దూరంగా ఉండడంతో పాటు దాన గుణం కలిగి ఉండాలని చెప్పారు. ఏసుక్రీస్తు బోధించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఏసుక్రీస్తు భోధనలను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ బాలస్వామిరెడ్డి, ఫాదర్ విజయ మోహన్ రెడ్డి, సిహెచ్ రాజరత్నం, ప్రకాష్ రెడ్డి, ఓబులేసు, రామ సుబ్బయ్య, ఈశ్వరయ్య, ఆర్టీసీ మధు, డిష్ మధు, ఉపదేసి సూర్య నారాయణ, మత గురువులు, ప్రజలు పాల్గొన్నారు.

# రామ్‌నగర్ కాలనీలో బీసీ సేన మహిళ కమిటీ ఏర్పాటు



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 11:** జాతీయ బీసీ సేన షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కమ్మరి సరస్వతి ఆధ్వర్యంలో బీసీ సేన మహిళ కమిటీని నాలుగో వార్డు రామ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేశారు. బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను ఆదేశాల మేరకు ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీలో వార్డు అధ్యక్షురాలిగా అనసూయ, ఉపాధ్యక్షురాలిగా అలివేలు, కార్యదర్శిగా ఎస్. మానస, ప్రధాన కార్యదర్శిగా సి. ప్రభ, కోశాధికారిగా ఎం. మంజులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జయ శ్రీకాంత్ హాజరై మాట్లాడారు. ఇప్పటివరకు అన్ని మండలాలలో బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేశామని, ఇకపై షాద్‌నగర్ టౌన్‌లో ప్రతి వార్డులో కమిటీలు ఏర్పాటు చేస్తూ మహిళల్లో రాజకీయ, సామాజిక చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ టౌన్ కార్యదర్శి పద్మ, మూడవ వార్డు అధ్యక్షురాలు కే. శారదతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఖోఖో, కబడ్డీ క్రీడలను ప్రోత్సహించాలి



**జాతీయ స్థాయి ఖోఖో పోటీలు చారిత్రక వరంగల్ నగరం వేదికగా జరగడం సంతోషం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కాజీపేట రైల్వే స్టేడియంలో 58వ సీనియర్ నేషనల్ ఖో ఖో ఛాంపియన్షిప్ 2025-2026 మెన్, విమెన్ పోటీలు ప్రారంభం జాతీయస్థాయి ఖోఖో పోటీలను ప్రారంభించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి**







**తొలి అక్షరం/హనుమకొండ :** ఖోఖో, కబడ్డీ క్రీడల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర పౌర సరఫరాలు, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జాతీయస్థాయి ఖోఖో క్రీడా పోటీలకు చారిత్రక వరంగల్ నగరం వేదికగా నిలవడం సంతోషకరంగా ఉందన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేడియంలో 58వ సీనియర్ నేషనల్ ఖో ఖో ఛాంపియన్షిప్ 2025-2026 మెన్, విమెన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రాష్ట్ర పౌర సరఫరాలు , సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుధాంశ్ మిట్టల్, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా తో పాటు ఖో ఖో జెండాను మంత్రులు ఆవిష్కరించారు. 29 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో పాటు నేవి, పోలీస్, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా మంత్రులు గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతితో రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి ర్యాలీగా వేదిక వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పౌర సరఫరాలు, సాగు నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు గుర్తింపు తీసుకొచ్చేలా ఖోఖో, కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలను విస్తృతంగా ప్రోత్సహించాలని అన్నారు. జాతీయ స్థాయి ఖోఖో పోటీలు చారిత్రక వరంగల్ నగరంలో నిర్వహించబడటం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందించడంలో ఈ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగడానికి ఇలాంటి వేదికలు అవసరమని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 1400 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రీడాకారులకు సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 79 జట్లు ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుండడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూక్రీడలలో రాణిస్తూ దేశానికి క్రీడాకారులు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. భారతదేశంలో పుట్టిన ఖోఖో క్రీడ విశ్వ క్రీడగా ఎదిగి ప్రపంచవ్యాప్తంగా విశ్వఖ్యాతి పొందాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. హనుమకొండ జేఎన్ఎస్‌లోని ఇండోర్ స్టేడియంలో ఖోఖోతో పాటు ఇతర క్రీడల అభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత శాఖలు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సూచించారు. క్రీడాకారులు తమకు ఇష్టం ఉన్న ఏ క్రీడలోనైనా పూర్తిస్థాయిలో మనసుపెట్టి ఆడాలని ఆయన హితవు పలికారు. క్రీడలు ఎవరి సొత్తు కాదని, క్రీడాకారుల స్వశక్తి, కృషి, నిబద్ధత పైనే విజయాలు ఆధారపడి ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, సమగ్ర క్రీడా అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచే క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర క్రీడా పాలసీని అమలు చేయనుందని మంత్రి చెప్పారు. దేశం తరఫున అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ శాతాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. అలాగే క్రీడాకారుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణా కార్యక్రమాలు, ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి ఖోఖో పోటీలను ఘనంగా నిర్వహించి జిల్లా పేరు, తెలంగాణ రాష్ట్ర పేరు జాతీయస్థాయిలో వినిపించేలా చేసినందుకు నిర్వాహకులు జంగా రాఘవరెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. లిఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ సుదాంశ్ మిట్టల్‌మాట్లాడుతూలి జాతీయ స్థాయి ఖోఖో పోటీలను ఇక్కడ భారీ స్థాయిలో నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఖోఖోకు లభిస్తున్న ఆదరణ దేశవ్యాప్తంగా ఈ క్రీడకు ఉన్న ప్రాధాన్యతను స్పష్టంగా చాటుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో దేశం నలుమూలల నుంచి 1,400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొనడం అత్యంత హర్షణీయమని అన్నారు. యువతలో ఖోఖోపై పెరుగుతున్న ఆసక్తికి ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. ఖోఖో క్రీడను ఆసియా కప్ పోటీలతో పాటు వివిధ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలలో చేర్చేందుకు కృషి కొనసాగుతోందని సుదాంశ్ మిట్టల్ వెల్లడించారు. ఖోఖోను ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన క్రీడగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ఖోఖో క్రీడాకారులకు అంతర్జాతీయ వేదికలు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు తెలంగాణ రాష్ట్రం వేదికగా నిలవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుధాంశ్ మిట్టల్, ప్రధాన కార్యదర్శి ఉపకార్ సింగ్, ఇతర ప్రముఖులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎంపి, జాతీయ స్పోర్ట్స్ పాలసీ అడ్వాయిజర్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట స్టేడియంలో వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో మినీ ఇండియా తలపిస్తుందన్నారు. 78 జట్లు పాల్గొనడం గొప్ప విషయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారులు అని, రాష్ట్రంలో క్రీడలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి మాట్లాడుతూ 840 కోట్లలోపు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. హెల్తీ తెలంగాణలో భాగంగా క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రీడా పాలసీని తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించే విధంగా క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు ప్రదర్శించిన స్వాగత నృత్యంతో పాటు ఉర్సు కరీమాబాద్ ఎంజెపి విద్యార్థినులు చక్ దే ఇండియా పాటకు, ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు చేసిన నృత్యం ఆకట్టుకున్నాయి. అదేవిధంగా 2008 బీజింగ్ ఒలింపిక్స్ లో అర్చరీ లో పాల్గొన్న వర్ధినేని ప్రణీతను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, తదితరులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొంటుండడంతో ప్రత్యేక సందడి నెలకొంది. అంతకుముందు వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పరకాల ఆర్డీఓ నారాయణ మంత్రులకు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నర్సంపేట, భూపాలపల్లి ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, నేషనల్ ఖోఖో ఫెడరేషన్ ప్రతినిధులు త్యాగి, గోవింద్ శర్మ , రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, కోచ్ లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# మానవ హక్కుల సంస్థలో గ్రామీణ వాసులకు చోటు

- రాష్ట్ర,జిల్లా స్థాయి పదవుల్లో గంధం లాలయ్య,గాదె కృష్ణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జనవరి11:**

కష్టపడే తత్వం, నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే తపన ఉంటే గుర్తింపు దానంతట అదే వస్తుందని మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు నిరూపించారు. జిల్లాలోని తొర్రూర్ డివిజన్ పరిధిలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గంధం లాలయ్య, నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన గాదె కృష్ణలకు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ లో కీలక పదవులు దక్కాయి.

**సేవా కార్యక్రమాలే గుర్తింపుగా:**

బీదరికంలో జన్మించిన వీరు చిన్నతనం నుంచే అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎదిగారు. గత 15-20 ఏళ్లుగా పేదలకు నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలు అందిస్తూ వస్తున్నారు. వీరి నిస్వార్థ సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ, గంధం లాలయ్యను తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, గాదె కృష్ణను మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించింది. ఆదివారం వీరికి నియామక పత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు.

**మదర్ థెరిస్సా స్ఫూర్తితో ముందుకెళ్తాం:**

ఈ సందర్భంగా లాలయ్య, కృష్ణ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సంస్థ చైర్మన్ కొంగర అనిల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మదర్ థెరిస్సా అడుగుజాడల్లో నడుస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆకాంక్షించారు. తమ ఎదుగుదలకు సహకరించిన ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, మానవ హక్కుల సంస్థ సభ్యులు సునీత గౌడ్, రాజు, మధుకర్, స్వరూప, రాణి, ఇమ్రాన్, సురేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

---

# తెలుగు సంస్కృతికి 'రంగవల్లులు' ప్రతీకలు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఉప్పల్‌లో ఉత్సాహంగా 'ముగ్గుల పోటీలు'
- ప్రతిభ చాటిన విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి11:** తెలుగు వారి పౌరుషానికి, సంప్రదాయానికి సంక్రాంతి పండుగ నిలువెత్తు సాక్ష్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద గల రిషి స్కూల్ గ్రౌండ్‌లో పిల్లి నాగరాజు, పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**సంప్రదాయాల పరిరక్షణ:**

మారుతున్న కాలంలో పాశ్చాత్య పోకడలు పెరుగుతున్నా మన ఇంటి ముందు వేసే ముగ్గులు మన సంస్కృతిని సజీవంగా ఉంచుతున్నాయి అని అన్నారు. మహిళలు ఇంత ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని అద్భుతమైన కళాఖండాలను తీర్చిదిద్దడం అభినందనీయం అని ఆయన అన్నారు.

**పండుగ శుభాకాంక్షలు:**

ఈ సంక్రాంతి నియోజకవర్గ ప్రజలందరి ఇళ్లలో అష్టైశ్వర్యాలను, సుఖసంతోషాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు సంబరంగా ఈ పండుగను జరుపుకోవాలి తెలిపారు. నిర్వాహకులకు అభినందనలు: మహిళల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామం. పిల్లి నాగరాజు, జితేందర్ రెడ్డి మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలి అని ఆకాంక్షించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఎమ్మెల్యే స్వయంగా బహుమతులు అందజేసి వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అరటికాయల భాస్కర్, మేకల మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# జిల్లావ్యాప్తంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు జరపాలి

- కాంగ్రెస్ శ్రేణులకు డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పిలుపు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి11:** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వైనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఈనెల 12న జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రియాంక గాంధీ పుట్టినరోజును పండుగలా జరుపుకోవాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. **మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో వేడుకలు:** జిల్లాలోని అన్ని మండల హెడ్ క్వార్టర్లు, మున్సిపాలిటీ కేంద్రాల్లో ఈ వేడుకలు జరగాలని ఆయన ఆదేశించారు. **సేవా కార్యక్రమాలు:** పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు, పేదలకు అన్నదానం, ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. **పార్టీ శ్రేణుల భాగస్వామ్యం:** స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ప్రియాంక గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, ఆమె జన్మదినం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని చల్లా నరసింహారెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఉత్కంఠ పోరులో కివీస్‌కు షాక్ సిక్సర్‌తో భారత్‌ను గెలిపించిన రాహుల్.



ఆఖరి వరకూ ఉత్కంఠ రేపిన వడోదర వన్డేలో భారత జట్టునే విజయం వరించింది. ఛేదనలో విరాట్ కోహ్లీ(93), శుభ్‌మన్ గిల్(56) అర్ధ శతకాలతో అలవోకగా గెలుస్తుందనుకున్న టీమిండియా.. కైలీ జేమీసన్ (4-41) తన ఆఖరి స్పెల్‌లో మూడు వికెట్లు తీయడంతో కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్(49)ను బౌల్డ్ అయ్యాక.. కేఎల్ రాహుల్(29 నాటౌట్) ఒత్తిడిలోనూ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. కాలి గాయంతో బాధపడుతున్న వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) సాయంతో జట్టును గెలిపించాడు రాహుల్. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు, సిక్సర్‌తో టీమిండియాకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.స్వదేశంలో ఇటీవలే దక్షిణాఫ్రికా వన్డే సిరీస్ గెలుపొందిన భారత జట్టు మరో సిరీస్‌ను విజయంతో ఆరంభించింది. ఆదివారం వడోదరలో న్యూజిలాండ్‌పై కాస్త కష్టంగానే గెలుపొందింది. భారీ స్కోర్ దిశగా దూసుకెళ్లిన న్యూజిలాండ్‌ను 300లకే కట్టడి చేసిన భారత్‌కు ఓపెనర్ రోహిత్ శర్మ(26)తన స్టయిల్లో శుభారంభమిచ్చాడు. పవర్ ప్లే తర్వాత గేర్ మార్చాలనుకున్న అతడిని కైలీ జేమసన్ వెనక్కి పంపాడు. ఫామ్‌లేమితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్(56) ఆచితూచి ఆడగా.. విరాట్ కోహ్లీ(93) ఫోర్ల మీద ఫోర్లు కొడుతూ స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఈ క్రమంలోనే అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో 28వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. గిల్‌తో కలిసి విరాట్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపు దిశగా నడిపాడు. అర్ధ శతకంత తర్వాత గిల్ ఔటైనా కోహ్లీ మాత్రం క్రీజును వదల్లేదు. శ్రేయాస్ అయ్యర్(49)తో కలిసి కివీస్ బౌలర్లను ఒత్తిడిలో పడేశాడు. సెంచరీకి చేరువైన విరాట్‌ను జేమీసన్ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అదే ఓవర్లో జడేజాను వెనక్కి పంపిన అతడు.. తర్వాత ఓవర్లో అయ్యర్‌ను బౌల్డ్ చేయడంతో ఉత్కంఠ మొదలైంది. అప్పటికీ విజయానికి 53 బంతుల్లో 59 రన్స్ కావాలి.రాహుల్ కూల్‌గా.చూస్తుండగానే మూడు బిగ్ వికెట్లు పడడంతో స్టేడియంలోని ప్రేక్షకులంతా స్టన్ అయ్యారు. అయితే.. హర్షిత్ రానా(29) జతగా కేఎల్ రాహుల్(29 నాటౌట్) సమయోచితంగా ఆడాడు. కివీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో రాహుల్ రిస్క్ తీసుకోలేదు. సాధించాల్సిన రన్‌రేటు పెరిగిపోతుండడంతో హర్షిత్ దూకుడుగా ఆడాడు. రానా ఔటయ్యాక వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) అండగా రాహుల్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో చివరి మూడు బంతుల్ని 4, 4, 6గా మలిచిన అతడు 4 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు

# మార్కెట్ కుప్పకూలినా మీ డబ్బు సేఫ్‌గా ఉంటుంది ఇలా పెడితే చాలు



భారతీయ మ్యూచువల్ ఫండ్ మార్కెట్లో ప్రత్యేక పెట్టుబడి నిధులు రూపంలో కొత్త శకం ప్రారంభమైంది. రూ.10 లక్షల కనీస పెట్టుబడి పరిమితితో ఈ నిధులు సాంప్రదాయ మ్యూచువల్ ఫండ్‌లు, ఖరీదైన పోర్ట్‌ఫోలియో నిర్వహణ సేవలు (ూమీా) మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి. బంధన్, ×జ×జ×, 360 వన్ వంటి పెద్ద సంస్థలు ఇప్పుడు మార్కెట్ తిరోగమనాలలో కూడా దీర్ఘకాలిక వ్యూహాల ద్వారా రాబడిని అందించడానికి సన్నద్ధమవుతున్నాయి.సాంప్రదాయ మ్యూచువల్ ఫండ్లలో మార్కెట్ 20 శాతం పడిపోతే, మీ ఫండ్ దాదాపు అదే మొత్తంలో పడిపోతుంది. కానీ కింద, ఫండ్ మేనేజర్లు 25 శాతం వరకు స్వల్పకాలిక ఎక్స్‌పోజర్ తీసుకోవడానికి అనుమతించబడతారు. దీని అర్థం మార్కెట్ పడిపోతుంటే, మేనేజర్లు ఈ పడిపోతున్న స్టాక్‌ల నుండి అడ్వాన్స్‌డ్ డెరివేటివ్‌లను ఉపయోగించడం ద్వారా లాభం పొందవచ్చు, ఇది వారి పోర్ట్‌ఫోలియోలోని నష్టాలను భర్తీ చేస్తుంది.ఈ నిధి రిస్క్‌ను అర్థం చేసుకునే తీవ్రమైన పెట్టుబడిదారుల కోసం. ఇది పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కంటే చౌకైన ఎంపిక, కనీసం 50 లక్షల రూపాయలు, ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు లిక్విడ్ ఫండ్ల మాదిరిగా కాకుండా, డబ్బును వెంటనే ఉపసంహరించుకోలేరు. 15 రోజుల వరకు నోటీసు వ్యవధి ఉండవచ్చు, తద్వారా భయాందోళనలకు గురైన సమయంలో ఫండ్ మేనేజర్ షేర్లను తక్కువ ధరలకు విక్రయించాల్సిన అవసరం ఉండదు.ఈ నిధిని నిర్వహిస్తున్న చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ (జ×ూ) కనీసం రూ.5,000 కోట్ల నిధి నిర్వహణలో 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

# అర్ధ సెంచరీలతో రాణించిన కివీస్ ఓపెనర్లు



భారత్, న్యూజిలాండ్(ల మధ్య మూడు వన్డేల సిరీస్?లో భాగంగా (ఆదివారం) వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టాస్ గెలిచిన భారత్.. ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ ఓపెనర్లు డేవాన్ కాన్వే(56), హెన్రీ నికోల్స్(62)లు హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 117 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ పార్ట్‌నర్‌షిప్‌ను విడగొట్టేందుకు భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. ఎట్టకేలకు 21.4 ఓవర్లో హర్షిత్ రాణా టీమిండియాకు అందించాడు62 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద నికోల్స్.. హర్షిత్ రాణా బౌలింగ్‌లో వికెట్ కీపర్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత కాసేపటికే హర్షిత్ మరో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. 126 పరుగుల వద్ద కాన్వే రూపంలో కివీస్ రెండో వికెట్ కోల్పోయింది. అయితే.. ఈ ఓపెనర్లు ఇద్దరు ఆచితూచి ఆడి.. స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్(రాష్ట్రబఎెఝఅ +అశ్రీశ్రీ).. 20 ఓవర్లలోనే ఏడుగురు బౌలర్లను ప్రయోగించాల్సి వచ్చింది. ప్రస్తుతం న్యూజిలాండ్ 26 ఓవర్లు పూర్తయ్యేసరికి రెండు వికెట్లు కోల్పోయి.. 140 పరుగులు చేసింది. క్రీజులో విల్ యంగ్(10), డారెల్ మిచెల్(9) ఉన్నారు.

# ఈ బ్యాంకు నుంచి రూ.50 లక్షల రుణం కావాలంటే మీకు ఎంత జీతం ఉండాలి



ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రస్తుతం కేవలం 7.20 శాతం వడ్డీ రేటుకే గృహ రుణాలను అందిస్తోంది. గత సంవత్సరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును మొత్తం 1.25 శాతం తగ్గించింది. దీనితో రెపో రేటు 5.25 శాతానికి తగ్గింది. ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం తర్వాత దేశంలోని చాలా బ్యాంకులు గృహ రుణ వడ్డీ రేట్లను గణనీయంగా తగ్గించాయి.ఈ మార్పు కారణంగా మధ్యతరగతి వారికి ఇల్లు కొనడం ఇప్పుడు కొంచెం సులభం అయింది. అటువంటి పరిస్థితిలో మీరు బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి రూ.50 లక్షల గృహ రుణం తీసుకోవాలనుకుంటే మీ నెలవారీ జీతం ఎంత ఉండాలి ఎంత ఉంటుందో తెలుసుకో వడం చాలా ముఖ్యం.బ్యాంక్ ఆఫ్ బరోడా అందించే కనీస వడ్డీ రేటు 7.20% ఆధారంగా రుణ కాలపరిమితిని బట్టి జీతం అర్హత మారుతుంది. మీరు 30 సంవత్సరాలకు రూ.50 లక్షల గృహ రుణం తీసుకుంటే, మీ నెలవారీ జీతం దాదాపు రూ.68,000 ఉండాలి. 25 సంవత్సరాల రుణానికి మీ నెలవారీ జీతం దాదాపు రూ.72,000 ఉండాలి. అయితే 20 సంవత్సరాల రుణానికి మీ నెలవారీ జీతం దాదాపు రూ.79,000 ఉండాలి. ఈ లెక్కింపు రుణగ్రహీతకు ఇతర యాక్టివ్‌గా ఉన్న రుణాలు లేదా లు ఉన్నాయా? లేదా అనేదానిపై ఆధారపడి ఉంటుంది.రూ.50 లక్షల గృహ రుణంపై ఎంత ఉంటుంది? మీరు రూ.50 లక్షల గృహ రుణం 30 సంవత్సరాలకు తీసుకుంటే మీ నెలవారీ దాదాపు రూ.34,000 ఉంటుంది. 25 సంవత్సరాల రుణంపై దాదాపు రూ.36,000 ఉంటుంది. 20 సంవత్సరాల రుణానికి దాదాపు రూ.39,000 నుండి రూ.39,500 వరకు ఉంటుంది.ఇది కూడా చదవండి: సంవత్సరాలుగా రైలు ప్రయాణం చేసే వారికి కూడా ఈ విషయాలు తెలియకపోవచ్చు.. తెలిస్తే ఆశ్చర్యపోతారు! ఏదైనా బ్యాంకు నుండి రుణం పొందడానికి మంచి క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యం. మీ క్రెడిట్ స్కోరు పేలవంగా ఉంటే బ్యాంకు రుణాన్ని ఆమోదించకపోవచ్చు. దీనితో పాటు బ్యాంకు మీ గత రుణ రికార్డు, చెల్లింపుల క్రమబద్ధత, ఆదాయ స్థిరత్వాన్ని కూడా తనిఖీ చేస్తుంది. ఇది మాత్రమే కాదు, రుణం కోసం దరఖాస్తు చేసుకునే ముందు మీ ఆర్థిక స్థితి, చెల్లించే సామర్థ్యాన్ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం.

# చాంప్స్ నిఖత్ హుసామ్




న్యూఢిల్లీ: జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ బాక్సర్లు నిఖత్ జరీన్, మహమ్మద్ హుసాముద్దీన్ టైటిల్ విజేతలుగా నిలిచారు. శనివారం జరిగిన మహిళల 48-51కిలోల ఫైనల్ బౌట్‌లో నిఖత్ జరీన్ 5-0తో నీతు(హర్యానా)పై అద్భుత విజయం సాధించింది. బౌట్‌లో ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన నిఖత్..ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. రెండు సార్లు ప్రపంచ చాంపియన్ అయిన ఈ హైదరాబాదీ రౌండ్ రౌండ్‌కు తన ఆధిక్యాన్ని పెంచుకుంటూ పోయింది.తన పవర్‌ఫుల్ పంచ్‌లకు తోడు జాబ్స్, హుక్స్‌తో అంతగా అనుభవం లేని హర్యానా బాక్సర్‌పై ముప్పేటా దాడి చేసింది. టోర్నీలో సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ టైటిల్‌తో మెరిసింది. మరోవైపు పురుషుల 55-60కిలోల తుది పోరులో మహమ్మద్ హుసాముద్దీన్ 3-2తో దీపక్(ఎస్ఎస్‌సీబీ)పై ఉత్కంఠ విజయం సాధించాడు.ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో హుసాముద్దీన్ గెలుపు కోసం తుదికంటా పోరాడాడు. ప్రత్యర్థి నుంచి దీటైన పోటీ ఎదురైనా వెరవకుండా హుసాముద్దీన్ చాంపియన్ ఆటతీరు కనబరిచాడు. ఈ క్రమంలో గాయమైనా వెనుకకు తగ్గలేదు. 50-55కిలోల బౌట్‌లో జాదుమణిసింగ్ 5-0తో పవన్ బర్త్వాల్‌పై ఘన విజయంతో తొలిసారి జాతీయ చాంపియన్‌గా నిలిచాడు. మిగతా బౌట్లలో లవ్లీనా బొర్గోహై(70-75కి) సనామా చానుపై గెలిచి పసిడి సొంతం చేసుకోగా ప్రీతి(51-54కి), ప్రాంజల్ యాదవ్(60-65కి), ప్రియ(57-60కి), అల్ఫియాన్ ఖాన్(80ంకి), ఆదిత్య ప్రతాప్(60-65కి), అభినాశ్ జమ్వాల్(75-80కి) టైటిల్ విజేతలుగా నిలిచారు.

# మీకు జిఎస్టి నోటీస్ వచ్చిందా? అది ఇలా ఉంటే వెంటనే చింపి పారేయండి




దేశవ్యాప్తంగా ప్రతిరోజూ వందలాది సైబర్ మోస కేసులు నమోదవుతున్నాయి. ఈ మోసగాళ్ల బారిన పడి ప్రజలు డబ్బు, విలువైన వస్తువులను కోల్పోతున్నారు. అయితే ప్రభుత్వం ఇటువంటి నేరాలను అరికట్టడానికి నిరంతరం కృషి చేస్తుస్తోంది. ఈ విషయంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (జిఎస్టి) ఇప్పుడు +ూ నోటీసులకు సంబంధించి ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. కంపెనీలకు నకిలీ జిఎస్టి నోటీసులు పంపడంపై కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు హెచ్చరిక జారీ చేసింది. అటువంటి మోసపూరిత కేసులను వెంటనే నివేదించాలని పన్ను చెల్లింపుదారులను కోరింది.మోసపూరిత జిఎస్టి నోటీసులు పంపబడుతున్నాయని ప్రైవేట్ కంపెనీలు, వ్యాపారాలను హెచ్చరిస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ( జిఎస్టి హెచ్చరిక జారీ చేసింది. +ూ పన్ను చెల్లింపుదారులు అటువంటి మోసపూరిత కేసులను వెంటనే నివేదించాలని కోరారు. నకిలీ నోటీసులు ఆన్‌లైన్‌లో లేదా వ్యక్తిగతంగా పంపబడుతున్నాయి, నకిలీ అధికారులు కూడా ఫోన్ కాల్స్ చేస్తున్నారు.జదీ×జ ఏం చెప్పిందంటే.మోసగాళ్ళు అధికారిక పత్రాలను కాపీ చేయడం ద్వారా నకిలీ సమన్లను పంపుతున్నారని జదీ×జ తెలిపింది. వారు సెంట్రల్ లోగోలు నకిలీ నంబర్‌లను ఉపయోగించి వాటిని నిజమైనవిగా చూపిస్తున్నారు. పన్ను చెల్లింపుదారులు తమ శాఖ నుండి అందిన ప్రతి కమ్యూనికేషన్ లేదా లేఖలో జాబితా చేయబడిన “డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నంబరు ()ని జదీూజు పోర్టల్‌ని సందర్శించి ధృవీకరించాలని బోర్డు సూచించింది. నోటీసు నిజమైనదైతే అది ధృవీకరించబడుతుందని, అలా లేకుంటే వెంటనే తమకు తెలియజేయాలని బోర్డు పేర్కొంది. ఎక్స్‌లో ఒక వినియోగదారుడు +ూ అధికారి నుండి కాల్స్ అందుకున్నట్లు ఫిర్యాదు చేసిన దానికి ప్రతిస్పందనగా జదీ×జ ఈ వివరణ జారీ చేసింది

## ఫ్రెండ్స్ కూడా దూరం పెట్టారు ఎన్నో ఇబ్బందులు పడ్డాను



హీరోగా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత సెకండ్ హీరోగా మారాడు నటుడు శివబాలాజీ. కెరీర్ బిగినింగ్ లో హీరోగా ఆకట్టుకున్న శివబాలాజీ హీరోగా సక్సెస్ కాలేకపోయారు. మంచి సినిమాలు పడ్డప్పటికీ ఆయన హీరోగా ఎక్కువ కాలం రాణించలేకపోయారు. ఆతర్వాత సెకండ్ హీరోగా నటించారు. ముఖ్యంగా ఆర్య, శంభో శివ శంభో సినిమాల్లో తన నటనతో ఆకట్టుకున్నారు. అలాగే చందమామ సినిమాతో హిట్ అందుకున్నారు. ఇక ఇప్పుడు శివబాలాజీ అడపాదడపా సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఇటీవలే కన్నప్ప సినిమాలో కనిపించారు శివ బాలాజీ. కాగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో శివబాలాజీ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్వ్యాపారంలో రాణించాలని భావించినప్పటికీ, స్నేహితుల ప్రోత్సాహంతో మోడలింగ్, ఆ తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టాను అని తెలిపారు శివబాలాజీ. తెలుగు సినీ పరిశ్రమకు రావడం, తెలుగు అమ్మాయిని పెళ్లి చేసుకోవడం డెస్టినీ అని ఆయన అన్నారు. తమిళనాడులో పుట్టి పెరిగిన శివ బాలాజీ అశోక్ గాడి లవ్ స్టోరీ చిత్రంతో ఆయన కెమెరా ముందుకు వచ్చారు. శివబాలాజీ నటించిన మూడు సినిమాలు వరుసగా డిజాస్టర్ అయ్యాయి. ఆతర్వాత వచ్చిన ఆర్య చిత్రం శివ బాలాజీకి టర్నింగ్ పాయింట్ అయింది. ఆర్యలో తన పాత్ర నెగటివ్ షేడ్ కలిగి ఉన్నప్పటికీ, తన కోఆర్డినేటర్ కుమార్ బాబు ఇచ్చిన సలహాతో ఒప్పుకున్నానని చెప్పారు. ఈ చిత్రం భారీ విజయం సాధించడంతో శివ బాలాజీకి ఇండస్ట్రీలో ఒక గుర్తింపు లభించింది.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు..ఆర్య తర్వాత సంక్రాంతి వంటి ఫ్యామిలీ సినిమాల్లో మంచి పాత్రలు లభించాయి. ఆ తర్వాత చందమామ చిత్రం ఆయనకు మరింత ప్రజాదరణను తెచ్చిపెట్టిందని అన్నారు. తన తండ్రి మొదట సినీ రంగ ప్రవేశాన్ని వ్యతిరేకించినా, తన తల్లి మద్దతు ఇచ్చారని తెలిపారు. తన మొదటి జీతం రూ. 40,000 అని, సినిమా పూర్తయ్యాక రూమ్ లేక, ఆర్థికంగా ఇబ్బందులు పడి, ఒకానొక దశలో నెల రోజుల పాటు రోజుకు ఒక పూట మాత్రమే ఆహారం తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు. ఈ కష్టాలన్నీ తనకు జీవితాన్ని నేర్పాయని, సినిమా ఫ్లాప్ అయినప్పుడు సన్నిహితులు కూడా దూరం పెట్టేవారని తెలిపారు. ప్రస్తుతం కథల ప్రాధాన్యత పెరిగినందున ఎలాంటి పాత్రలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు శివబాలాజీ.

## ఆ హీరో చెప్పినవన్నీ అబద్ధాలే.. అసలు విషయం బయటపెట్టిన దర్శకుడు తేజ



దర్శకుడు తేజ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. ఒకప్పుడు వరుస సినిమాలతో అలరించారు తేజ.. చివరిగా ఆయన తెరకెక్కించిన అహింస సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. గతంలో తేజ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పెద్ద హీరోలతో సినిమాలు చేయడానికి వారు డేట్లు ఇవ్వరని, కాబట్టి మీడియం లేదా చిన్న బడ్జెట్ చిత్రాలనే తాను ఎంచుకుంటానని చెప్పారు. మంచి కథ ఉంటేనే సినిమా తీస్తానని, పెద్ద హీరోల వెంట పడనని ఆయన స్పష్టం చేశారు. మహేష్ బాబుతో తీసిన 'నిజం' సినిమా గురించి ప్రస్తావించగా, ఆ సమయంలో మహేష్ బాబు బాబీ వంటి ఫ్లాప్‌లో ఉన్నారని, అందుకే ఆయనతో ఆ సినిమా చేయగలిగానని తేజ అన్నారు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్బి.ఏ. రాజుగారి చొరవతోనే నిజం సినిమా సెట్ అయ్యిందని, తాను ఎప్పుడూ అవకాశాల కోసం పెద్ద హీరోలను అడగనని, హిట్ లో ఉన్న స్టార్ల దగ్గరికి వెళ్ళనని అన్నారు. ప్రస్తుతం తనకు ప్రతి సినిమాలో కొంత షేర్ ఉంటుందని, ఒక మంచి హిట్ తర్వాత పూర్తిస్థాయి నిర్మాతగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. తన ప్రయాణం దర్శకుడిగానే కాకుండా కథ రచయితగా కూడా కొనసాగుతుందని అన్నారు. కుటుంబ విషయాలపై మాట్లాడుతూ, తన కొడుకు సినీ రంగ ప్రవేశం చేయాలనుకుంటున్నాడని తేజ పేర్కొన్నారు. కొడుకు దర్శకత్వ కోర్సు పూర్తి చేసి అమెరికాలో శిక్షణ కూడా తీసుకున్నాడని, ప్రస్తుతం హీరోగా పరిచయం కావాలనే ఆసక్తి చూపిస్తున్నాడని తెలిపారు.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు..జె.డి. చక్రవర్తి తన ప్రేమకథ గురించి చెప్పిన విషయాలను తేజ ఖండించారు. జేడీ చక్రవర్తి చెప్పినవన్నీ సోది, అబద్ధాలు అని కొట్టిపారేశారు. తన పెళ్లిని అక్కినేని వెంకట్ గారు, జ్యోత్స్న అక్కినేని గారు నిశ్చయించారని తేజ స్పష్టం చేశారు. నాగేశ్వరరావు గారి కోడలు జ్యోత్స్న గారు తన పెళ్లి పెద్దగా వ్యవహరించారని, అలాగే తనను పెళ్లికొడుకు చేసింది వెంకట్ అక్కినేని గారి ఇంట్లోనే అని వివరించారు. హైదరాబాద్‌లోని కంట్రీ క్లబ్‌లో వివాహం జరిగిందని తెలిపారు. ఆ సమయంలో తనకు ఇల్లు, కారు ఏమీ లేవని, జ్యోత్స్న అక్కినేని గారు సలహా ఇవ్వగా, పెళ్లికి వారం రోజుల ముందు అద్దె ఫ్లాట్, ఐదు రోజుల ముందు కారు కొన్నానని తేజ గుర్తుచేసుకున్నారు. అప్పటికి తాను 'రాత్రి', 'అంతం' వంటి సినిమాలకు కెమెరామెన్‌గా పనిచేశానని, వర్మ క్రియేషన్స్ ఆఫీసులో, అన్నపూర్ణ స్టూడియోస్ కాటేజ్‌లలో నివసించేవాడినని తెలిపారు తేజ.

## తస్సాదియ్యా 56 ఏళ్ల వయసులో ముట్టుకుంటే కందిపోయే అందం



ప్రస్తుతం ఆ హీరోయిన్ వయసు 56 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ ఆమె పాతికేళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఒకప్పుడు తొలి చిత్రంతోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఆమె.. ఆ తర్వాత మళ్లీ సినిమాలు చేయలేదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం వరుస పోస్టులతో తెగ సందడి చేస్తుంది. తాజాగా తన ఫిట్‌నెస్ మంత్రం చెప్పుకొచ్చింది.బాలీవుడ్ ఎవర్ గ్రీన్ బ్యూటీలలో ఒకరైన నటి భాగ్యశ్రీ గురించి చెప్పక్కర్లేదు. 1989లో సల్మాన్ ఖాన్ సరసన 'మైనే ప్యార్ కియా' చిత్రం సినీరంగంలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే విపరీతమైన పాపులారిటీని సొంతం చేసుకుంది. అందులో తన అందం, నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది.బాలీవుడ్ ఎవర్ గ్రీన్ బ్యూటీలలో ఒకరైన నటి భాగ్యశ్రీ గురించి చెప్పక్కర్లేదు. 1989లో సల్మాన్ ఖాన్ సరసన 'మైనే ప్యార్ కియా' చిత్రం సినీరంగంలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే విపరీతమైన పాపులారిటీని సొంతం చేసుకుంది. అందులో తన అందం, నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది.ఇప్పుడు ఆమె వయసు 56 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ ఆశ్చర్యపరిచే ఫిట్‌నెస్ లుక్స్ తో పాతికేళ్ల అమ్మాయిల కనిపిస్తుంది. వయసు కేవలన నంబర్ అనే మాటను నిజం చేస్తుంది. తాజాగా ఈ హీరోయిన్ తన లుక్స్, ఫిట్‌నెస్ మంత్రంను వెల్లడించింది. ఇప్పుడు ఆమె వయసు 56 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ ఆశ్చర్యపరిచే ఫిట్‌నెస్ లుక్స్ తో పాతికేళ్ల అమ్మాయిల కనిపిస్తుంది. వయసు కేవలన నంబర్ అనే మాటను నిజం చేస్తుంది. తాజాగా ఈ హీరోయిన్ తన లుక్స్, ఫిట్‌నెస్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే భాగ్యశ్రీ, తన ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి తరచుగా చిట్కాలను పంచుకుంటుంది. ఆమె 'కెటిల్‌బెల్ స్వింగ్స్ అనే వ్యాయామం చేసే టెక్నిక్‌ను తెలిపింది. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, మొత్తం శరీరాన్ని బలపరిచే మాయా వ్యాయామం అని ఆమె చెప్పింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే భాగ్యశ్రీ, తన ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి తరచుగా చిట్కాలను పంచుకుంటుంది. ఆమె 'కెటిల్‌బెల్ స్వింగ్స్ అనే వ్యాయామం చేసే టెక్నిక్‌ను తెలిపింది. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, మొత్తం శరీరాన్ని బలపరిచే మాయా వ్యాయామం అని ఆమె చెప్పింది.హిప్ థ్రస్ట్: కెటిల్‌బెల్‌ను స్వింగ్ చేసేటప్పుడు, చేతుల బలం కంటే హిప్ థ్రస్ట్ చాలా ముఖ్యం. బరువును చేతులతో లాగకూడదని తెలిపింది. అలాగే శ్వాస వ్యాయామాలు చాలా ముఖ్యమని తెలిపింది. ఆమె తన ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. రోజుకు 30 నుండి 40 నిమిషాలు మాత్రమే వ్యాయామం ముఖ్యమంటుంది.

## అందుకే అలాంటి ఫోటోలు షేర్ చేస్తున్నా



తెలుగు ముద్దుగుమ్మ అనన్య నాగళ్ల వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. మల్లేశం సినిమాతో హీరోయిన్ గా మారిన ఈ చిన్నది వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తుంది. మల్లేశం సినిమా తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన వకీల్ సాబ్ సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ అమ్మడు నటించిన సినిమాలు వరుసగా విడుదలవుతున్నప్పటికీ అవి హిట్ టాక్ తెచ్చుకోలేకపోతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అనన్య ఆసక్తికర కామెంట్స్ చేసింది.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్అనన్య ముంబై నుండి వచ్చిన వారికి అవకాశాలు త్వరగా లభిస్తాయని అన్నారు. అయితే, తెలుగు అమ్మాయిలకు ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉంటుందని ఆమె గట్టిగా నమ్ముతున్నట్టు తెలిపింది. తెలుగు అమ్మాయిలం లాస్ట్ ఐదు, ఆరు సంవత్సరాల నుంచే వస్తున్నాము. మరో ఐదు సంవత్సరాల తర్వాత చూసుకున్నా మేము ఇక్కడే ఉంటాము అని ఆమె అన్నారు. మొదట్లో తానూ ముంబై నుండి వచ్చిన వారికి ఎక్కువ అవకాశాలు వస్తాయనుకున్నానని, కానీ గత రెండు సంవత్సరాలుగా తన తన ఆలోచన మారింది అని అనన్య తెలిపింది.

వారికి ఎక్కువ అవకాశాలు వచ్చినా, తెలుగు నటీమణులకు కెరీర్‌లో నిలదొక్కుకునే అవకాశం ఎక్కువ ఉంటుందని అనన్య తెలిపింది.

13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు..అలాగే మల్లేశం, ప్లే బ్యాక్, వకీల్ సాబ్ వంటి సినిమాలలో సాంప్రదాయక పాత్రలలో కనిపించిన అనన్య, తన లుక్ ను మార్చుకోవడం గురించి మాట్లాడుతూ.. మొదట్లో ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫ్యాషనబుల్ ఫోటోలు ఉన్నప్పటికీ, ఈ మూడు సినిమాల తర్వాత ప్రజలు తనను కేవలం సాంప్రదాయక నటిగానే చూశారని తెలిపింది.

శాకుంతలం చిత్రం షూటింగ్ సమయంలో గ్లామరస్ ఫోటోషూట్స్ చేయడం వల్ల తనలో బీడియం పోయిందని తెలిపింది.. నటులు 360 డిగ్రీలలో అన్నింటినీ అన్వేషించాలని తెలిపింది. అందుకే సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తున్నా అని తెలిపింది. అలాగే ఇటీవల సైమా అవార్డ్స్ లో ఆమె గ్లామరస్ లుక్ గురించి మాట్లాడుతూ.. పబ్లిక్ ఈవెంట్ లో అంత గ్లామరస్ గా కనిపించడం తనకు అదే మొదటిసారి అని అనన్య తెలిపింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## ఆ నటి శవపేటిక మీద నా పేరు చూసి తట్టుకోలేకపోయా




ప్రముఖ నటుడు శివాజీ రాజా.. గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. విలన్ గా, కమెడియన్ గా, అలాగే క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించారు శివాజీ రాజా. ఎన్నో సినిమాల్లో విలక్షణ పాత్రలు చేసి ఆకట్టుకున్నారు శివాజీ రాజా.. ప్రస్తుతం ఆయన సహాయక పాత్రలు చేస్తూ అక్కట్టుకుంటున్నారు శివాజీ రాజా. అలాగే పలు ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో శివాజీ రాజా మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ ఇంటర్వ్యూలో శివాజీ రాజా మాట్లాడుతూ.. తన స్నేహితుడు, నటుడు శ్రీహరి గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. శ్రీహరికి ఒక్కరో ఇద్దరో స్నేహితులు కాదని, ఆయనకు అనేకమంది స్నేహితులు ఉన్నారని తెలిపారు శివాజీ రాజా..అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్అలాగే శ్రీహరి ఆరోగ్యం స్నేహితుల కారణంగానే పాడైందనే ఆరోపణల్లో నిజం లేదు అని శివాజీ రాజా అన్నారు. శ్రీహరితో తన ఎంటైర్ కెరీర్‌లో కేవలం ఐదు, ఆరు సార్లు మాత్రమే కలిసి మద్యం సేవించినట్లు తెలిపారు. శ్రీహరికి పాన్‌పరాగ్ మానేయమని, వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని తాను స్వయంగా సలహా ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. ఒక వ్యక్తి తన వ్యసనాన్ని తానే మానేయాలని లేదా కుటుంబ సభ్యుల సలహా తీసుకోవాలని సూచించారు. తాను ధూమపానం మానేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, చిరంజీవి గారికి మాట ఇచ్చిన తర్వాతే తాను పూర్తిగా మానేసినట్లు తెలిపారు. శ్రీహరి ఆరోగ్య క్షీణత తనకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించిందని శివాజీ రాజా అన్నారు.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు.శ్రీహరి చాలామంది డైరెక్టర్లకు జీవితాలను ఇచ్చారని, ఈసీ మీటింగ్‌లకు కూడా ఎక్కువ కష్టపడేవారని, అందరినీ కలుపుకుపోయేవారని నిమిత్తం వెళ్ళినప్పుడు శకుంతలకు గుండెపోటు వచ్చిందని, డబ్బులు లేక ఆసుపత్రిలో ఇబ్బంది పడుతున్నారని తెలిసి, తాను ఉన్నానని, మిగతా వాడు నన్ను బంగారంలో చూసుకుంటాడు అని ప్రెస్ మీట్‌లో చెప్పిన మాటలను శివాజీ రాజా గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం పార్థివ దేహం తీసుకువెళ్లే పెట్టె మీదమీద శివాజీ అనే పేరు రాసి ఉండటంచూసి తట్టుకోలేకపోయా.. దర్శకుడు తేజతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడుతూ, తేజ చాలామందిని పరిచయం చేసి స్టార్‌లను చేశారని అన్నారు. తేజకు తనంటే చాలా ఇష్టమని, తేజ తన కోపాన్ని అదుపు చేసుకోలేకపోయినా, పది నిమిషాల తర్వాత మామూలుగా మారిపోతాడని, తాను, భరణి తేజకు చాలా సన్నిహితులమని శివాజీ రాజా వివరించారు.

## అరబిక్‌లో ఉన్న ఖురాన్‌ను అవపోసన పట్టిన జేడీ చక్రవర్తి




ప్రముఖ నటుడు, దర్శకుడు జేడీ చక్రవర్తి తన జ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తిని పంచుకున్నారు. దర్శకుడిగా, రచయితగా, నటుడిగా అన్ని విషయాలను తెలుసుకోవాలని తాను కోరుకుంటానని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి అనేక పవిత్ర గ్రంథలను చదివినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా ఒక కొటేషన్ చెప్పినా లేదా దానికి సంబంధించి ఏదైనా చేయాలనుకున్నా వాటిపై అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ మంచి పవిత్ర గ్రంథలని, వీటిని చదవడంలో ఎటువంటి తప్పు లేదని ఆయన స్పష్టం చేశారు.ఖురాన్‌ను అరబిక్ భాషలో ఎలా నేర్చుకున్నారని అడిగిన ప్రశ్నకు, ఏదైనా తెలుసుకోవాలని ఇష్టపడితే, ఏ భాషనైనా నేర్చుకోవచ్చని జేడీ చక్రవర్తి బదులిచ్చారు. నేను అందరికీ చదవండి.. నేర్చుకోండి అనే సందేశం ఇస్తానని ఆయన వెల్లడించారు. ఈ విధంగా ఆయన విభిన్న గ్రంథలపై తనకున్న ఆసక్తిని, అధ్యయన పద్ధతిని తెలియజేశారు.శివ సినిమాతో నటుడిగా తెరంగేట్రం చేసిన జేడీ చక్రవర్తి.. ఆ తర్వాత కాలంలో హీరోగా స్టార్ స్టేటస్ అందుకున్నారు. 2023లో వచ్చిన దయ వెబ్ సిరీస్ తర్వాత ఆయన మరో ప్రాజెక్ట్ ఒప్పుకోలేదు.